


Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్

బుధవారం 09 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 115 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## ఈవీఎంలలో అవకతవకలు

- హర్యానా ఫలితాలను అంగీకరించం : కాంగ్రెస్ నేతలు
- ఈసీకి ఫిర్యాదు : జైరామ్ రమేశ్



చండీగఢ్-సూర్య వాస్తవం

హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. కౌంటింగ్ ప్రారంభమైన గంట వరకు కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలోనే ఉన్నది. ఆ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. బీజేపీ అనూహ్యంగా ఆధిక్యంలోకి రావడం, ఆ తర్వాత తుది ఫలితాల్లోనూ బీజేపీ ఘన విజయం సాధించడం జరిగిపోయాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అనుమానం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించడం లేదని తేల్చిచెప్పారు. ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని, ప్రజల అభీష్టాన్ని బీజేపీ తారుమారు చేసిందని ఆరోపించారు. మధ్యాహ్నం వరకు తాను ఈసీతో టచ్‌లో ఉంటూ మూడు జిల్లాల్లోని ఈవీఎంలపై ఫిర్యాదు చేసినట్టు జైరామ్ రమేశ్ తెలిపారు. హర్యానాలో ఫలితాలు పూర్తిగా అనూహ్యంగా, ఆశ్చర్యకరంగా ఉన్నాయని రమేశ్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయి పరిస్థితికి ఇవి పూర్తి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ఇది ప్రజాభీష్టాన్ని తారుమారు చేయడమేనని, ప్రజాస్వామ్య ప్రక్రియను నాశనం చేయడమేనని విమర్శించారు. ఉదయమే ఈసీ వెబ్ సైట్లో ఫలితాల సరళి అప్‌డేట్

- మిగతా 2లో..

# స్టీల్‌ప్లాంట్ జటిల సమస్య..!

- ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నాం
- పెట్టుబడుల ఉపసంహరణ ఆగాలంటే నిధులు కావాలి
- విలీనానికి సెయిల్, కేంద్రం ఒప్పుకోవడమే సమస్య
- ప్యాకేజీ ఇచ్చేలా ఆలోచిస్తే తప్ప పునరుద్ధరించలేం

న్యూఢిల్లీ-సూర్య వాస్తవం



వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జటిలమైన సమస్యని ఏపీ రాష్ట్ర ముఖ్యమంతి ఎన్.చంద్రబాబు నాయుడు అన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలంటే, సెయిల్, కేంద్ర ప్రభుత్వం అంగీకరించాలని, అదే పెద్ద సమస్యగా ఉందని పేర్కొన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ ఆగాలంటే చాలా నిధులు కావాలని, ఎన్ఎండీసీ ఇచ్చే నిధులు చాలవని తెలిపారు. రెండో రోజు మంగళవారం ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, కుమారస్వామి, నితిన్ గడ్కరీ, పియూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరిలతో సమావేశం అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. "జటిలమైన సమస్యలన్నిం టినీ పరిష్కారం చేసుకున్నాం. ఇప్పుడు ప్రధాన సమస్య వైజాగ్ స్టీల్‌ప్లాంటే. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామితో ప్రత్యామ్నాయాలు ఏమున్నాయో వాటి గురించి చర్చించాను. గతంలో స్టీల్‌ప్లాంట్‌పై దృష్టి పెట్టకుండా నష్టాల్లోకి నెట్టేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిగా పునరుద్ధరించాలి. దానికోసం ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని ఎలా పరిష్కరించాలి? ఎలా శాశ్వత పరిష్కారం చేయాలి? అని ఆలోచిస్తున్నాం. ఇది ఒక మనోభావాలకు సంబంధించిన అంశం. అయితే దీన్ని సక్రమంగా నడవనీయకుండా అనేక విధాలుగా ప్రయత్నించారు. అయితే ఎవరు ఏ విధంగా ప్రయత్నించారో తన వద్ద పూర్తి సమాచారం లేదు. అడ్మినిస్ట్రేషన్ విఫలం కావడం కావచ్చు. లేకపోతే కొన్ని నిర్ణయాలు చేయడం కావచ్చు. ఏదైనా స్టీల్‌ప్లాంట్ ఇబ్బందుల్లో

- మిగతా 2లో..

## కాశ్మీర్‌లో ఇండియా.. హర్యానాలో బీజేపీ

- తప్పిన ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు



న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జమ్మూకాశ్మీర్‌లో ఇండియా బ్లాక్ , హర్యానాలో బీజేపీ విజయం సాధించాయి. జమ్మూకాశ్మీర్‌లో హంగ్ ఏర్పడుతుందన్న ఎగ్జిట్‌పోల్స్ అంచనా తప్పింది. అక్కడ ఎన్సీ-కాంగ్రెస్ కూటమి స్పష్టమైన ఆధిక్యత సాధించింది. 90 స్థానాలున్న జమ్మూకాశ్మీర్ శాసనసభలో ఇండియా బ్లాక్‌లోని ఎన్సీకి 42, కాంగ్రెస్‌కు 6, సీపీఐ (ఎం)కు ఒక స్థానం లభించాయి. బీజేపీ 29 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. స్వతంత్రులు ఏడు సీట్లలో గెలుపొందారు. 2014 ఎన్నికలలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పీడీపీ కేవలం మూడు స్థానాలకే పరిమితమైంది. జమ్మూకాశ్మీర్‌లో అమ్‌ఆద్మీ పార్టీ బోణీ కొట్టగా పీపుల్స్ కాన్ఫరెన్స్‌కు ఒక స్థానం దక్కింది. కుల్గాం స్థానంలో సీపీఐ (ఎం) నేత మహమ్మద్ యూసఫ్ తరిగామి విజయం సాధించారు. హర్యానాలోని మొత్తం 90 శాసనసభ స్థానాలలో బీజేపీ 48, కాంగ్రెస్ 37 స్థానాలు గెలుచుకున్నాయి. ఐఎన్ఎల్‌డీ రెండు స్థానాలు సాధించగా ముగ్గురు స్వతంత్ర

- మిగతా 2లో..

## మంత్రి సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

- మా కుటుంబ గౌరవానికి భంగం కలిగించారు
- కోర్టులో సినీనటుడు నాగార్జున స్టేట్‌మెంట్



హైదరాబాద్-సూర్య వాస్తవం

రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సినీనటుడు అక్కినేని నాగార్జున కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి కే తారకరామారావు, మంత్రి కొండా సురేఖ వాగ్వివాదంలో సినీనటుడు నాగార్జున కుటుంబం ప్రస్తావన వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన హైదరాబాద్ నాంపల్లి క్రిమినల్ కోర్టులో మంత్రి కొండా సురేఖపై తన న్యాయవాది ద్వారా ప్రయివేటు కేసు ఫైల్ చేశారు. దీనిపై నేరుగా కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించిన నేపథ్యంతో మంగళవారం నాగార్జున కోర్టుకు హాజరయ్యారు. దేని కోసం పిటిషన్ ఫైల్ చేశారని కోర్టు ఆయన్ని ప్రశ్నించింది. దీనిపై ఆయన తన వివరణ ఇచ్చారు. మంత్రి కొండా సురేఖ ఉద్దేశ్యపూర్వకంగా తన కుటుంబంపై అమర్యాదకరమైన వ్యాఖ్యలు చేశారనీ, దీనివల్ల తన పేరు ప్రతిష్టలు, గౌరవ మర్యాదలకు భంగం కలిగిందని వివరణ ఇచ్చారు. సినిమా రంగం ద్వారా తన కుటుంబానికి మంచి పేరు

- మిగతా 2లో..

## వైభవంగా శ్రీవారి గరుడసేవ

తిరుమల-సూర్య వాస్తవం

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.



# ఈ నెలలోనే స్కిల్ వర్సిటీ ప్రారంభం

- మొదటి విడతలో నాలుగు కోర్సులు
- దసరా సెలవుల తర్వాత తొలి నోటిఫికేషన్ : వీసీ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు వెల్లడి
- రూ.7 కోట్లతో రెడింగ్టన్ లాజిస్టిక్ ల్యాబ్

హైదరాబాద్-సూర్య వాస్తవం




రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే వినూత్నంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఈ నెల నుంచే కోర్సులను ప్రారంభించనుంది. యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణను అందించి జాబ్ గ్యారంటీ ఉండే కోర్సులను ఈ వర్సిటీ నిర్వహిస్తుంది. ఆయా రంగాల్లో పేరొందిన కంపెనీలు, సంస్థల భాగస్వామ్యంతో ఈ కోర్సులకు అవసరమైన సిలబస్‌ను రూపకల్పన చేస్తుంది. ఆయా రంగాల్లో నిపుణులతో విద్యార్థులకు బోధన తరగతులతో పాటు ప్రాక్టికల్స్‌ను నిర్వహిస్తుంది. హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే భూమిపూజ చేశారు. ఈ ఏడాది గచ్చిబౌలిలో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో తాత్కాలికంగా యూనివర్సిటీ తరగతులను ప్రారంభించాలని స్కిల్ యూనివర్సిటీ చైర్మెన్ ఆనంద్ మహీంద్రా సమక్షంలో జరిగిన సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగిన ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ వీసీ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. లాజిస్టిక్స్, మెడికల్ అండ్ హెల్త్, ఫార్మా రంగాల్లో అత్యధిక ఉద్యోగాల డిమాండ్ ఉన్న నాలుగు కోర్సులను మొదటి విడతలో ప్రారంభిస్తామని వివరించారు. దసరా సెలవుల తర్వాత ఈ కోర్సులకు సంబంధించిన అడ్మిషన్లు, అర్హతల పూర్తి వివరాల నోటిఫికేషన్ వెలువడనుందని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని కోర్సులను ప్రారంభించేందుకు స్కిల్ యూనివర్సిటీ వివిధ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతోందని వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌లో లాజిస్టిక్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రముఖ గ్లోబల్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ కంపెనీ రెడింగ్టన్ ముందుకొచ్చిందనీ, దాదాపు రూ.ఏడు కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధపడిందని వివరించారు. లాజిస్టిక్స్ రంగానికి సంబంధించి రెండు షార్ట్ టర్మ్ కోర్సులను

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఈవీఎంలలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

సరిగా జరగడం లేదంటూ జైరామ్ రమేశ్ ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ.. 'కాంగ్రెస్ ఆరోపణలు బాధ్యతారాహిత్యం' అని పేర్కొంది. మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా హర్యానా ఫలితాలు అనూహ్యంగా ఉన్నాయని తెలిపారు.

## మంత్రి సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టలు ఉన్నాయనీ, దేశవిదేశాల్లో తమకు అభిమానులు ఉన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయనీ, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నామని వివరించారు. తన కుమారుడి విడాకులు మాజీ మంత్రి కే తారకరామారావు వల్లే జరిగాయంటూ మంత్రి కొండా సురేఖ తన కుమారుడు అక్కినేని నాగచైతన్య, సమంత పేర్లను ప్రస్తావిస్తూ అసభ్యంగా మాట్లాడారని చెప్పారు. 2017లో తన కుమారుడు నాగచైతన్య, సమంత వివాహం చేసుకున్నారనీ, 2021లో వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడాకులు తీసుకున్నారని కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంలో మాజీమంత్రి కే తారకరామారావు పేరును ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలు తన మేనకోడలు సుప్రియ ద్వారా తెలిశాయనీ, ఆ మేరకు మంత్రి మాట్లాడిన మాటలు సామాజిక మాధ్యమాలు, వార్తా ఛానళ్ల ద్వారా ప్రచారంలోకి వెళ్ళాయని తెలిపారు. మంత్రి వ్యాఖ్యలతో తాను, తన కుటుంబసభ్యులు తీవ్ర మనస్తాపానికి గురయ్యామనీ, చేయని తప్పుకు అందరిలో తలవంచుకొనేలా మంత్రి వ్యాఖ్యలు బాధించాయని వివరణ ఇచ్చారు. తన కుటుంబం పట్ల ఉద్దేశ్యపూర్వకంగానే మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారనీ, అందువల్ల ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. న్యాయస్థానం ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసింది. అనంతరం మొదటి సాక్షిగా నాగార్జున మేనకోడలు సుప్రియ సాక్ష్యాన్ని కూడా నమోదు చేశారు. దీనిపై నాగార్జున తరఫు న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ ఈనెల 10న మరో సాక్షి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేసి, మంత్రి కొండా సురేఖకు న్యాయస్థానం నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే మంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను కోర్టుకు సమర్పించామన్నారు. అంతకుముందు సినీనటుడు నాగార్జునతో పాటు ఆయన భార్య అక్కినేని అమల, కుమారుడు నాగచైతన్య, మేనకోడలు సుప్రియ, సోదరి నాగ సుశీల కూడా కోర్టుకు హాజరయ్యారు.

## శ్రీశైలానికి' ధోకా లేదు

- మొదటి విడతగా రూ.103 కోట్లు మంజూరు
- ఆనకట్టను పరిశీలించిన వరల్డ్ బ్యాంకు, సిడబ్ల్యుసి బృందాలు



**శ్రీశైలం -సూర్య వాస్తవం:** శ్రీశైలం ఆనకట్టకు ఎలాంటి ధోకా లేదని ప్రపంచ బ్యాంక్ బృందం, డ్యామ్ భద్రత బృందం నిర్ధారించాయి. ప్లంజ్ పూల్‌లో 36 మీటర్ల లోతున గొయ్యి పడిందని, దానిపైన స్టడీ చేసి రివైండింగ్ వాల్ ఏర్పాటు చేయాలని సూచించాయి. ఈ రెండు బృందాలూ సంయుక్తంగా మంగళవారం శ్రీశైలం ఆనకట్ట యాప్రాన్, ప్లంజ్‌పూల్, పరిసర ప్రాంతాల కొండచరియలను పరిశీలించాయి. కొండచరియలు విరిగి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీర్లకు సూచనలు చేశాయి. ప్రపంచ బ్యాంక్ బృందంలో రమేష్ ముకళ్ల, రాజగోపాల్ సింగ్, అండీ జాలియాన్సి, డ్యామ్ భద్రత బృందంలో సిడబ్ల్యుసి మెంబర్ డాక్టర్ హనీ, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ మెంబర్ యస్తీక ఉన్నారు. అనంతరం డ్యామ్ వ్యూ పాయింట్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకర్ల సమావేశంలో ప్రాజెక్ట్స్ మానిటరింగ్ యూనిట్స్ మెంబర్ టివిఎన్.రత్నకుమార్ మాట్లాడారు. ప్రస్తుతానికి శ్రీశైలం డ్యాము భద్రతపై ఎలాంటి ఆందోళనా చెందాల్సిన పనిలేదని తెలిపారు. డ్యామ్ మరమ్మతుకు రూ.204 కోట్ల అవసరమన్న గత ప్రతిపాదనలపై చర్చించామన్నారు. ఈ మొత్తాన్ని రెండు విడతలుగా ఖర్చు చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు చెప్పారు. మొదటి విడతగా రూ.103 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. చీఫ్ సెక్రటరీ, సంబంధిత మంత్రితో చర్చించి పనులు ప్రారంభిస్తామన్నారు. 2009 వరదల్లో కొట్టుకుపోయిన యాప్రాన్ అప్రోచ్ రోడ్డు, కాంక్రీట్ సిలిండర్‌ను మొదట రిపేరు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్లంజ్ పూల్‌కు రూ.10 కోట్లను కేటాయించే విధంగా అనుమతులు వచ్చాయని తెలిపారు. మిగిలిన నిధులను డ్యామ్ గేట్లు, పెయింటింగ్‌కు, వార్షిక మరమ్మతులకు వినియోగిస్తారని చెప్పారు. నీరు నిలువ ఉండడం వల్ల ప్లంజ్ పూల్‌లోని కాంక్రీట్ సిలిండర్‌ను చూడడానికి ప్రస్తుతం వీలుకాలేదన్నారు. నవంబర్లో ప్లంజ్ పూల్ పనులకు టెండర్లను పిలుస్తామని తెలిపారు. ఈ ఆనకట్టను ప్రతి మూడేళ్లకు ఒకసారి పరిశీలించి నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ కమిటీ వెంట సిఇ కబీర్ బాష, శ్రీశైలం ఆనకట్ట ఎస్ఇ. శ్రీరామచంద్రమూర్తి, ఇఇ మోహన్, ఎఇలు సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున, వినోద్ జయక్రాంత్ ఉన్నారు.

# స్టీల్‌ప్లాంట్ జఠిల సమస్య..!

(మొదటి పేజీ తరువాయి)

పడింది. పెట్టుబడుల ఉపసంహరణ ఆగాలంటే, దానికి చాలా నిధులు కావాలి. సెయిల్‌లో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విలీనం చేయడమనేది ఒక ప్రత్యామ్నాయం. అయితే దానికి సెయిల్ ఒప్పుకోవాలి. కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించాలి. అదొక సమస్య. భూమిని ఇస్తే ఎన్ఎండీసీ చేసే కొంత ఆర్థిక సాయం తాత్కాలికమే అవుతుంది. ఆ ఆర్థిక సాయం చాలదు. ఆ సాయంతో స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణ జరగదు. దీనికి ఒక ప్యాకేజీ ఇచ్చేటట్లు ఆలోచిస్తే తప్ప పునరుద్ధరించలేం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ముడి సరుకు కూడా లేదు. అది కూడా సమస్యే. ఇలా చాలా సమస్యలు ఉన్నాయి. దీనిపై తాము ఆలోచించి చెబుతాం. ప్రయివేటీకరణ కాకుండా ఆపడానికి ఉండే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి." అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆర్థిక ఇబ్బందులు గురించి సీఎం ప్రధాని మోడీకి తెలియజేశామన్నారు. గత ఐదేండ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించినట్టు తెలిపారు. 66 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి .వివరించినట్టు తెలిపారు. పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చేలా చూడాలని కోరినట్లు చెప్పారు. రూ.84 వేల కోట్లతో ఆయిల్ రిఫైనరీ పెడుతున్నారని, దానికి స్థలం గుర్తిస్తున్నారని తెలిపారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపాడు ప్రాంతాల్లో చూస్తున్నారని, తాను కృష్ణపట్నం కూడా చూడమన్నానని అన్నారు. ఈ నాలుగు ప్రాంతాల్లో ఎక్కడైనా ఫర్వాలేదని, తాను ఆమోదిస్తానని పేర్కొన్నారు. లక్ష కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ కోసం ఏపీ జెన్‌కో, ఎన్‌పీహెచ్‌సీ ఒప్పందం చేసుకున్నాయని, ఈ ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో భూమి పూజ చేస్తున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరినట్టు సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించామని, డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఫోర్ లైన్లు వేయాలని రైల్వే మంత్రిని కోరామని, అమరావతి నుంచి విజయవాడ రైల్వే లైను కోరామని చెప్పారు. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ కనెక్ట్ చేయాలని, నరసాపురం- మచిలీపట్నం, రేపల్లె-బాపట్ల లైన్లు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.

**2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం కావొచ్చు**

సౌత్ ఇండియాలో నాలుగు ముఖ్యమైన నగరాలను (హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు) అనుసంధానం చేసేలా బుల్లెట్ రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ నాలుగు ఎకానమిక్ హబ్‌ను కవర్ చేస్తూ బుల్లెట్ రైలు పెడితే ఆర్థికపరమైన కార్యలాపాలు మరింతగా పెరుగుతాయని చెప్పామన్నారు. 2027 నాటికి పనులు ప్రారంభం కావొచ్చని, నడికుడి- శ్రీకాళహస్తి, కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వే లైన్లు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.రాష్ట్రంలో రూ.75 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయని, ఐటి లిటరసి, డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరానని, వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏఐ సాయంతో వచ్చే స్టార్టప్లను మరింత ప్రోత్సహిస్తామని అన్నారు. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే బీచ్ రోడ్డును విస్తరిస్తామని, విమానాశ్రయానికి హైవే, బీచ్ రోడ్డు, మెట్రో ద్వారా రాకపోకలు సాగించే విధంగా .అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. సివిల్ ఏవియేషన్ వర్శిటీ ఏర్పాటు చేసే యోచన ఉందనీ, హైదరాబాద్ నుంచి మచిలీపట్నంకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు ప్రతిపాదించామన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారని చంద్రబాబు వివరించారు. గిరిజన యూనివర్శిటీని సాలూరులోనే కొనసాగిస్తామని స్పష్టంచేశారు. దానిని మార్చే ఉద్దేశం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట టీడీపీ ఎంపీలు ఉన్నారు

## ఘనంగా పంచాయతీ వారోత్సవాలు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ - పంచాయతీ వారోత్సవాలకు పూర్తి సిద్ధం
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి -సూర్య వాస్తవం**

పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం ఉదయం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు తో ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లాలలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, అన్ని పనులు 14 నుంచి వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేయించి, సంక్రాంతి పండుగ లోగా పనులు అన్నియు పూర్తి చేయించాలని కలెక్టర్లును ఆదేశించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2500 కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలకు పూర్తి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భూమి పూజ చేయాల్సిన అన్ని పనులను గుర్తించామని తెలిపారు. ప్రజాప్రతినిధులకు అందరికీ ప్రభుత్వం ద్వారా స్వాగతించి వారి షెడ్యూల్ ని తీసుకోవడం షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలకు సంబందించిన సమాచార బోర్డులను పెట్టడం జరిగిందని అన్నారు.

ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్స్, స్మశాన వాటికలు, నాలెడ్జ్ బోర్డ్స్, సి.సి. రోడ్లు, బి.టి రోడ్లు గుర్తించిన పనులకు రూ.74 కోట్లు మంజూరు చేసామని ఇంకా 25 కోట్లు మంజూరు చేయవలసి ఉందని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. తిరుపతి జిల్లాలో ఉపాది హామీ పనులలో భాగంగా వ్యక్తిగత పనులను కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ఫారంపాండ్స్ పనులు ఇప్పటికే టార్గెట్ పూర్తి చేసామని తెలిపారు. ప్రతి పంచయతీ కవర్ చేసుకొనే ఉద్దేశంతో అనిమల్ షెల్టర్స్ 2,3 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పెంచల్ కిషోర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, పంచాయతీ అధికారిణి సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఎస్ఈలు, జడ్పీ డిప్యూటీ సీఈఓ మరియు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాశ్మీర్‌లో ఇండియా.. హర్యానాలో బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు గెలుపొందారు. హర్యానాలో కాంగ్రెస్ విజయం తథ్యమని అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ తీర్పు బీజేపీకి అనుకూలంగా వచ్చింది. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డీ) బీఎస్పీతోనూ, దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని జననాయక్ జనతా పార్టీ (జేజేపీ), పార్లమెంట్ సభ్యుడు చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీతోనూ పొత్తు పెట్టుకొని బరిలో దిగినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. ఒంటరి పోరు సాగించిన అమ్‌ఆద్మీ పార్టీకి నిరాశ తప్పలేదు.

**ప్రముఖుల ఓటమి-గెలుపు**

ఈ ఎన్నికల్లో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రులు ఓటమి చవిచూశారు. అలాగే మాజీ సీఎంలు, పార్టీ అధ్యక్షులు గెలిచారు. హర్యానాలో కాంగ్రెస్ చీఫ్ ఉదరు భాన్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా, ఐఎన్ఎల్‌డి అధ్యక్షుడు అభరు చౌతాలా, జననాయక్ జనతా పార్టీ నేత దిగ్విజరు సింగ్ చౌతాలా, ఆప్ సీనియర్ నేత అనురాగ్ ధండా ఓటమి చవి చూశారు. హర్యానాలో సీఎం నయబ్ సింగ్, మాజీ సిఎం భూపిందర్ సింగ్ హుడా, రెజ్లర్ వినేష్ ఫొగట్, దేశంలోనే అత్యంత సంపన్న మహిళా సావిత్రి జిందాల్ విజయం సాధించారు. జమ్మూ కాశ్మీర్‌లో బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఓటమి చెందారు. పార్లమెంట్‌పై దాడి కేసులో దోషిగా ఉన్న అఫ్జల్ గురు సోదరుడైన స్వతంత్ర అభ్యర్థి ఐజాజ్ అహ్మద్ గురూ, జమ్మూకాశ్మీర్ అప్నీ పార్టీ అధినేత సయ్యద్ అల్తాఫ్ బుఖారీ, బీజేపీ సీనియర్ నేత కుల్దీప్ రాజ్ దుబే ఓటమి చెందారు. మరోవైపు నేషనల్ కాన్ఫరెన్స్ ఓమర్ అబ్దుల్లా తాను పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ విజయం సాధించారు. అలాగే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే యూసఫ్ తరిగామి కుల్గామ్ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదోసారి విజయం సాధించారు.

**జమ్మూ కాశ్మీర్‌లో ముగ్గురు మహిళల విజయం**

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు విజయం సాధించారు. ఇందులో మాజీ మంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నాయకురాలు సకీనా మసూద్, బీజేపీ ఏకైక మహిళా అభ్యర్థి షాగున్ పరిహార్ ఉన్నారు. అదే విధంగా ఎన్‌సీకి చెందిన షమీమ్ ఫిర్దౌస్ బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ భట్‌పై విజయం సాధించారు.

**గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు**

హర్యానాలో మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హూడా గర్హి సంప్లా-కిలోరు స్థానం నుంచి ఘన విజయం సాధించారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ లడ్వా స్థానంలో గెలుపొందారు. హిసార్‌లో పారిశ్రామికవేత్త, కురుక్షేత్ర ఎంపీ నవీన్ జిందాల్ తల్లి సావిత్రి జిందాల్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మైనారిటీల ప్రభావం అధికంగా ఉన్న నుహ్, ఫెరోజ్‌పూర్ జిర్కా, పునహానా స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు.

## ఈ నెలలోనే స్కిల్ వర్సిటీ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ ప్రారంభించనుందని తెలిపారు. వేర్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్, కీ కంటెయినర్ ఎగ్జిక్యూటివ్ పేర్లతో ఈ కోర్సులను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. వాటి నిర్వహణకు లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సహకారం అందిస్తోందని వివరించారు. నర్సులకు ఉన్నతమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఫినిషింగ్ కోర్సును వర్సిటీ ఈ ఏడాది నుంచే ప్రారంభిస్తోందని తెలిపారు. అపోలో మెడ్‌స్కిల్స్ లిమిటెడ్‌తో కలిసి ఈ కోర్సు నిర్వహించనుందన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫార్మా అసోసియేట్ పేరుతో అప్రెంటీస్‌షిప్ ఇండక్షన్ కోర్సును యూనివర్సిటీ ఈ ఏడాది నుంచే ప్రారంభించనుందని వివరించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ సహకారంతో ఈ కోర్సును నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు ఉంటుందని పేర్కొన్నారు. యూనివ ర్సిటీ ప్రారంభించనున్న స్కిల్ డెవెలప్‌మెంట్ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు గ్యారంటీగా వస్తాయని తెలిపారు. నైపుణ్య శిక్షణను అందుకున్న విద్యార్థులకు నెలకు కనీసం రూ.20 వేల నుంచి రూ.25 వేల వేతనం ఉండే ఉద్యోగాల్లో చేరే అవకాశాలుంటాయని పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీవారి గరుడసేవ

గరుడ వాహనం-సర్వపాప ప్రాయశ్చిత్తం

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

- ప్రతిపక్షాలకు
మంత్రి నాదెండ్ల సూచన

**గుంటూరు-సూర్య వాస్తవం:** రాజకీయ లబ్ధి కోసం కాకుండా ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీలు దృష్టిసారించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హితవు పలికారు. గుంటూరు జనసేన కార్యాల యంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ విజయవాడలో వరదలు వచ్చినప్పుడు వైసిపి నాయకులు మీడియా సమావేశాలకు పరిమితం అయ్యారని, ప్రత్యక్షంగా ప్రజలకు ఆదుకోవడానికి ముందుకు రాలేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడిదారులు వస్తున్నారని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. అరతకుముందు గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో




స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047పై భాగస్వామ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. అన్ని రంగాల్లో వృద్ధి రేటు 15 శాతం ఉండేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. అమరావతిలో ఉమ్మడి గుంటూరు జిల్లా వారికి ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రాజధాని అభివృద్ధి వేగం పుంజుకుంటుందన్నారు. సమావేశంలో ఎంపి ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నశీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

### డ్రాగన్‌ను అడగడుగునా

# అడ్డుకుంటూ..!

భారత్‌కు దాయాది దేశం పాకిస్తాన్ తలనొప్పిగా మారింది. ఉగ్రవాదులను, చొరబాట్లను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ భారత్‌లో అలజడికి ప్రయత్నిస్తోంది. ఐదేళ్లుగా మరో పొరుగు దేశం చైనా కూడా తన చర్యలతో భారత్‌ను కవ్విస్తోంది. తరచూ సరిహద్దులు మారుస్తూ.. మ్యాప్‌లు విడుదల చేస్తోంది. గాల్వన్‌లో అయితే చొరబాటుకు ప్రయత్నించింది. భారత సైన్యం దానిని తిప్పి కొంట్టింది. అప్పటి నుంచి చైనా భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి భారత్‌ను కవ్విస్తోంది. దీంతో మోదీ కూడా చైనాకు చెక్ పెట్టే చర్యలు మొదలు పెట్టారు. పలు చైనా యాప్‌లను బ్యాన్ చేసి కోట్ల రూపాయల ఆదాయానికి గండి కొట్టాడు. చైనా తయారీ వస్తువుల దిగుమతిపై ట్యాక్స్‌లు పెంచారు. చాలా వరకు దిగుమతులు తగ్గించారు. ఈ నేపథ్యంలో చైనా దొడ్డిదారిన భారత్‌పై నిఘా పెడుతోంది. మనతో సన్నిహితంగా ఉండే, శ్రీలంక, మాల్దీవులను మచ్చిక చేసుకుని సరిహద్దుల్లో నిఘా పెంచుతోంది. ఇక భారత సరిహద్దుల్లో అనేక నిర్మాణాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా చైనా ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.పొరుగు దేశాలపై నిఘా కోసం చైనా ప్రత్యేకంగా బెలూన్లు తయారు చేసి వినియోగిస్తోంది. తాజాగా ఈ బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన దృష్టిపెట్టింది. దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువులను కూల్చడంపై ఎయిర్‌ఫోర్స్ కమాండోలకు శిక్షణ ఇచ్చింది. అత్యంత ఎత్తులో ఉన్న బెలూన్లను కూల్చే ఆపరేషన్‌లో రఫేల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. దీనిలో ఉపయోగించిన బెలూన్లకు పేలోడ్‌ను కూడా అమర్చారు. దీనిని 55 వేల అడుగుల ఎత్తులో ఒక క్షిపిణిని ప్రయోగించి కూల్చేశారు. దీంతో గగనతలంల నిదానంగా కదిలే భారీ టార్గెట్లను కూడా కూల్చే సత్తాను భారత్ ఏర్పాటు చేసుకుంది.ఇక డ్రాగన్ కంట్రీ చైనా 2023 నుంచి నిఘా బెలూన్లను ప్రయోగిస్తోంది. అమెరికాలో దక్షిణ కరోలినా గగనతలంల ఓ నిఘా బెలూన్ ప్రత్యక్షమై సంచలనం సృష్టించింది. నాడు అమెరికా యుద్ధ విమానం ఎఫ్?22 సాయంతో దీనిని కూల్చారు. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై చైనా నిఘా బెలూన్లు కనిపించాయి. భారత్‌లో కూడా త్రివిధ దళాల కమాండ్ ఉన్న అండమాన్ నికోబార్ దీవులపైనా కనిపించాయి. మరో వైపు క్వాడ్‌లో ఆతిథ్య అమెరికాతో పాటు భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌లకు సభ్యత్వం ఉంది. జో బైడెన్, మోదీతో పాటు ఆస్ట్రేలియా, జపాన్ ప్రధానమంత్రులు ఆంథోని అల్బెనీస్, ఫ్యుమియో కిషిడ ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. సుమారు మూడు గంటల పాటు ఈ సమ్మిట్ కొనసాగింది. పలు అంశాలు ఇందులో చర్చకు వచ్చాయి.సభ్య దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్ రీజియన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం, ఆరోగ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సరిహద్దుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పన, వాతావరణ మార్పులు, సైబర్ సెక్యూరిటీ అంశాలపై చర్చించారు.ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తత పరిస్థితులు, ఘర్షణలతో సతమతమౌతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో క్వాడ్ సదస్సు ఏర్పాటు కావడం అత్యవసరమని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవడం, వివాదాలను శాంతియుత వాతావరణంలో పరిష్కరించుకోవడానికి చర్చలే శరణ్యమని చెప్పారు.స్వేచ్ఛా వాణిజ్యం, సమ్మిళిత, సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ రీజియన్‌ను నెలకొల్పుకోవాలనేదే క్వాడ్ భాగస్వామ్య దేశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మిగిలిన దేశాలకు క్వాడ్ ఓ దిక్సూచిగా మారుతుందని మోదీ వ్యాఖ్యానించారు. సమావేశం అనంతరం జో బైడెన్, మోదీ, ఆంటోనీ అల్బెనీస్, ఫ్యుమియో కిషిడ.. జాయింట్ స్టేట్‌మెంట్ విడుదల చేశారు.దక్షిణాసియా రీజియన్‌లో తరచూ సరిహద్దు జలాల్లోకి ప్రవేశిస్తూ ఉద్రిక్తతలకు కారణమౌతోన్న చైనాను అడ్డుకోవడానికి ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తెర మీదికి తీసుకుని రావాలని నిర్ణయించారు. క్వాడ్ అట్ సీ షిప్ అబ్జర్వర్ మిషన్‌కు రూపకల్పన చేయాలని ప్రతిపాదించారు. యూఎస్ కోస్ట్ గార్డ్, భారత్ కోస్ట్ గార్డ్, జపాన్ కోస్ట్ గార్డ్, ఆస్ట్రేలియన్ బోర్డర్ ఫోర్స్‌కు ఇందులో భాగస్వామ్యాన్ని కల్పిస్తారు.తీర ప్రాంతాల సరిహద్దు జలాల భద్రత కోసం ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు కావడం అనేది ఇదే తొలిసారి.ఇంటర్ ఆపరేబిలిటీని మెరుగుపరచడం, సముద్ర జలాల భద్రతను మరింత పటిష్ట పర్చడం, ఇండో-పసిఫిక్ రీజియన్ పరిధిలో మున్ముందు మరిన్ని జాయింట్ ఆపరేషన్/మిషన్‌లను చేపట్టాలని నిర్ణయించారు.క్వాడ్ భాగస్వామ్య దేశాల మధ్య ఎయిర్‌లిఫ్ట్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కొత్తగా క్వాడ్ ఇండో-పసిఫిక్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. సీ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను ఈ రీజియన్ అంతటా మరింత వేగంగా విస్తరింపజేయడానికి క్వాడ్ పోర్ట్స్ ఆఫ్ ది ఫ్యూచర్ పార్టనర్‌షిప్‌కు నాంది పలికారు. భారత్ చైనాకు చెక్ పెట్టేలా గగణతలంలో పేల్చే పరిజ్ఞానం సొంతం చేసుకుంది.

## హైడ్రా.. యాప్ రెడీ

**హైదరాబాద్-సూర్య వాస్తవం :** హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల విస్తీర్ణంపై సర్వే చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడు నెలలలోపు హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, జలాశయాల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల వివరాలు సేకరించి వెబ్ సైట్ లో వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం సాయంత్రం తెలిపారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా హైడ్రా చర్యలు తీసుకుంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా త్వరలో ప్రత్యేక యాప్ తీసుకొస్తుందని, అందులో నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువల ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లు గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులతో ఐపీఎస్ రంగనాథ్ సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. ఇకనుంచి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా ఉండేందుకు హైడ్రా యాప్ తెస్తామన్నారు. బాధితులు, ప్రజలు ఆఫీసులకు రాకుండా.. హైడ్రా యాప్ ద్వారా ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆక్రమణలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది.ప్రభుత్వ భూములుగానీ, చెరువులు, కుంటల స్థలాలు ఆక్రమణకు గురైతే క్షణాల్లో తెలిసేందుకు యాప్ వ్యవస్థను తెస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్నట్లుగా నగరంలోని చెరువులకు పూర్వవైభవం తేవడానికి కృషి చేస్తామన్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతతో పాటు అనంతరం వ్యర్థాల తొలగింపు సైతం ఉంటుందన్నారు. మొదటగా ఎర్రకుంట, కూకట్ పల్లి నల్లచెరువలో వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నిర్ణయించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు జీహెచ్ఎంసీ చట్టాలలో మార్పులకు ఇటీవల రాష్ట్ర మండలి ఆమోదం తెలిపింది. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆ ఫైలుపై గవర్నర్ సైతం సంతకం చేశారు.

# పదేళ్ల పవన్ ప్రస్థానం..!

### నాస్తికుడి నుంచి ఆస్తికుడి దాకా....

**కాకినాడ-సూర్య వాస్తవం**



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. సినిమాలతో యూత్‌లో మహా క్రేజ్ సంపాదించుకున్న నటుడు. జనసేన పార్టీ అధినేతగా రాజకీయాల్లో అడుగు పెట్టారు. అంతకు ముంద తన అన్న మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజార్యాం పార్టీలో చేరి.. యువరాజ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పనిచేశాడు. దూకుడుతనం, ఆవేశం ప్రదేశించే పవన్ కల్యాణ్ ప్రజారాజ్యం కాంగ్రెస్లో విలీనం అయిన తర్వాత 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పూర్తిగా సోషలిస్టు భావాలతో రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. చెగువెరా వారసునిగా ప్రచారం చేసుకున్నారు. బ్రెజిల్‌కు చెందిన చెగువెరా.. అనేక రెవల్యూషనరీలో పాల్గొన్నారు. క్యూబా మంత్రిగా పనిచేశారు. ఆయన యూత్ ఐకాన్. అమెరికా కాల్పుల్లో చనిపోయాడు. కానీ అమెరికా ఫొటోగ్రాఫర్ తీసిన చెగువెరా ఫొటో ఇప్పటికీ చాలా మంది తమలో స్ఫూర్తి నింపుకునేందుకు వాడుకుంటారు. పవన్ కళ్యాణ్ కూడా మొదట్లో చెగువెరా స్టైల్‌ను ఫాలో అయ్యాడు. దూకుడుగా వ్యవహరించారు. ప్రజావ్యతిరేక పాలకులపై తిరగబడే నేతగా గుర్తింపు పొందారు. పార్టీ స్థాపించిన సమయంలో తన వేదికపై పూలే, కాన్షీరామ్, చెగువెరా లాంటి ఫొటోలు ఉంచి ఆకట్టుకున్నాడు. తన భావాలు కమ్యూనిస్టు భావాలు అని ప్రకటించారు.అయితే 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ?బీజేపీ కూటమికి మద్దతు తెలిపారు. దీంతో కూటమి అధికారంలోకి వచ్చింది. దీంతో అప్పటి కమ్యూనిస్టు భావాలు అని చెప్పి.. బీజేపీకి మద్దతుగా నిలవడం చర్చనీయాంశమైంది. అయితే.. తర్వాత తన పంథా మారుతుందని గుర్తించి.. టీడీపీ?బీజేపీ ప్రభుత్వ విధానాలను విమర్శించారు. లోకేశ్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ విధానాలను తప్పు పట్టారు. పాచిపోయిన లడ్డూలు ఇచ్చిందని విమర్శించారు. ఈ క్రమంలో కూటమికి దూరమయ్యారు.ఇక 2018లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికల్లో జనసేన పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో జనసేన, సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేశాయి. తద్వారా తనది కమ్యూనిస్టు భావజాలమని మరోమారు చెప్పారు. పవనిజం పేరుతో ఓ పుస్తకం కూడా విడుదల చేశారు. ఇక ఎన్నికల ప్రచారంలో కూడా కమ్యూనిస్టు నినాదాలు చేశారు. కానీ పెద్దగా ఫలితాలు రాలేదు. తర్వాత 2019 జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కమ్యూనిస్టులతోపాటు బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నారు. బీఎస్పీ అధినేత్రి మాయావతిని తీసుకువచ్చి ప్రచారం చేయించారు. దేశానికి ప్రధాని కావాల్సిన దళిత నేత అని కీర్తించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేశాయి. జనసేన మాత్రం వామపక్షాలు, బీఎస్పీతో కలిసి పోటీ చేసింది. కానీ ఈ ఎన్నికలు కూడా నిరాశే మిగలింది. ఈ క్రమంలో వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం మొదలు పెట్టారు. అయితే ఎన్నికల తర్వాత బీఎస్పీ, వామపక్షాలతో తెగదెంపులు చేసుకున్నారు. మళ్లీ బీజేపీకి దగ్గరయ్యారు. మోదీని కలుస్తూ.. బీజేపీ నిర్ణయాలకు మద్దతు తెలిపారు. ఈ క్రమంలో వైసీపీని ఓడించేందుకు టీడీపీతో మళ్లీ చేతులు కలిపారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. కూటమిగా పోటీచేసి విజయం సాధించారు. 100 శాతం సక్సెస్ రేటులో పోటీ చేసిన 20 అసెంబ్లీ సీట్లు గెలిచారు. 2 ఎంపీ స్థానాలను గెలిపించారు. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎం అయ్యారు.ప్రస్తుతం పవన్ సనాతన ధర్మ పరిరక్షకుడిగా ప్రకటించుకున్నారు. తిరుపతి లడ్డూ వివాదం నేపథ్యంలో ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. అంతకు ముందు సనాతన ధర్మం గురించి మాట్లాడారు. హిందువుల్లో ఐక్యత లేకపోవడంతోనే మన ధర్మాని, దేవుళ్లను అవమానిస్తున్నారని ఆరోపించారు. దీక్ష విరమణ తర్వాత కూడా తనకు రాజకీయాలు పదవులు ముఖ్యం కాదని, సనాతన ధర్మం పరిరక్షించబడాలన్నారు. తన ధర్మం జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదని ప్రకటించారు. దీంతో పూర్తిగా హిందుత్వ వాదిగా మారిపోయారు. ఎన్నికలకు ముందు కూడా పూజలు, యజ్ఞాలు, హోమాలు, యాగాలు, పూజలు చేశారు.సనాతన ధర్మ పరిరక్షణకు పవన్ పోరాటం వెనుక ఉద్దేశం వేరే ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కమ్యూనిస్టు వాదిగా రాజకీయాల్లోకి వచ్చి.. ఇప్పుడు పూర్తిగా హిందూ ధర్మ పరిరక్షకుడిగా మారడానికి కారణాలు ఉన్నాయంటున్నారు విశ్లేషకులు. ఏపీలో, తెలంగాణలో ఒంటరిగా అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో బీజేపీ తరఫున సీఎం అభ్యర్థిగా మారడానికే పవన్ ఇలా సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకున్నారని పేర్కొంటున్నారు. దశాబ్ద రాజకీయ నేపథ్యంలో డిప్యూటీ సీఎం అయిన పవన్.. మరో పదేళ్లలో ఏపీ సీఎం కావాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు చెబుతున్నారు.

# ట్రెండింగ్‌లో మాధురి వంటలు

**శ్రీకాకుళం-సూర్య వాస్తవం**



ఆమె వయసు 33.. ఆయన వయసు ఫిఫ్టీ ప్లస్.. అయినా ప్రేమకు వయసేంటని ఇద్దరు నిరూపించారు. కుటుంబ వ్యవహారం రోడ్డున పడినా సరే.. తమ ప్రేమకు లేరు ఎవ్వరు అడ్డు అన్నట్టు వ్యవహారం సాగుతోంది. ఇంతకీ ఎవరి గురించి ఇదంతా అనుకుంటున్నారా.. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను ప్రేయసి దివ్వెల మాధురి ప్రేమ వ్యవహారం గురించే.వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మొదటి భార్య వాణిని కాదని మరో మహిళ దివ్వెల మాధురితో సహజీవనం చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈ వ్యవహారం ఇప్పు గత కొద్దిరోజులుగా ఏపీ పాలిటిక్స్ హాట్ టాపిక్‌గా మారింది. మొన్నటి కుటుంబ వ్యవహారం రోడ్డున పడింది. అయినా కూడా మాధురి ఎక్కడ తగ్గడం లేదు. ఇన్నాళ్లు ప్రైవేటుగా నడిపించిన వ్యవహారం ఇప్పుడు పబ్లిక్ లోకి తీసుకొస్తోంది మాధురి. దువ్వాడ శ్రీనుతో ప్రేమ వ్యవహారాన్ని బహిరంగానే ప్రస్తావిస్తోంది.తాజాగా తన సొంత యూట్యూబ్ చానల్‌లో దువ్వాడ శ్రీను కోసం ఇష్టమైన పప్పుచారు అని ఓ వీడియోను రిలీజ్ చేసింది. సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది ఈ వీడియో. మొన్నటి కుటుంబ వ్యవహారం రోడ్డున పడింది. అయినా కూడా మాధురి ఎక్కడ తగ్గడం లేదు. ఇన్నాళ్లు ప్రైవేటుగా నడిపించిన వ్యవహారం ఇప్పుడు పబ్లిక్ లోకి తీసుకొస్తోంది మాధురి. దువ్వాడ శ్రీనుతో ప్రేమ వ్యవహారాన్ని బహిరంగానే ప్రస్తావిస్తోంది. తాజాగా తన సొంత యూట్యూబ్ చానల్ లో దువ్వాడ శ్రీను కోసం ఇష్టమైన పప్పుచారు అని ఓ వీడియోను రిలీజ్ చేసింది. సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది ఈ వీడియో.ఇటీవల ఆమె సోషల్ మీడియాలో దువ్వాడ శ్రీనివాస్ ను ఉద్దేశిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఆ మొన్న. ఇష్టంగా అనుకున్నాను. కానీ, వ్యసనంగా మారిపోయావు.. అంటూ రీల్ పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దువ్వాడ శ్రీనివాస్ ను ఉద్దేశించే ఆమె ఇలాంటి పోస్టులు చేశారన్న చర్చ జరుగుతుంది. మొత్తానికి సోషల్ మీడియాలో దివ్వెల మాధురి పెట్టిన పోస్టులు హీటెక్కిస్తున్నాయి. తిరుమలలో దువ్వాడ, మాధురి తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబ వివాదం ఒక రేంజ్ లో రచ్చ చేసింది. ఒక సీరియల్ ఎపిసోడ్ లా మారింది. తెలుగు మీడియాకు అదే ప్రధాన వనరుగా మారిపోయింది. విజయవాడ వరదలు సంభవించిన వరకు అదే ప్రధాన వార్తగా నిలిచింది. తన భర్త వేరే మహిళతో సన్నిహితంగా ఉంటున్నారని ఆరోపిస్తూ దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి తన ఇద్దరు పిల్లలతో కలిసి.. దువ్వాడ నూతన గృహంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అక్కడ నుంచి రచ్చ ప్రారంభమైంది. మధ్యలో దువ్వాడ శ్రీనివాస్ సన్నిహితురాలు మాధురి ఎంట్రీ ఇచ్చారు. దువ్వాడతో తనకు ఉన్న సంబంధాలపై రకరకాలుగా మాట్లాడారు. ఎన్నికల ముందు నుంచి దువ్వాడతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తొలుత దువ్వాడ వాణి వైఖరితోతాను ఇబ్బంది పడ్డానని.. నడి వీధిలోకి వచ్చానని చెప్పుకొచ్చారు మాధురి.తరువాత దువ్వాడ శ్రీనివాస్ కు అప్పు ఇచ్చానని.. అప్పులో భాగంగా ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంటున్నానని చెప్పుకొచ్చారు. దీంతో వివాదం మరింత పెరిగింది. చివరకు దువ్వాడ శ్రీనివాస్ ఆ రెండు కోట్ల అప్పుకు బదులు ఇంటిని మాధురి పేరుతో రాశారు. దీంతో వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. అదే ఇంట్లో ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్ తో పాటు మాధురి ఉంటున్నారు. ఇద్దరూ సహజీవనం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో దువ్వాడ శ్రీనివాస్, మాధురీలు తిరుమలలో ప్రత్యక్షం కావడం విశేషం.ప్రస్తుతం తిరుమలలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. సరిగ్గా ఇటువంటి క్రమంలోనే దువ్వాడ శ్రీనివాస్,మాధురి తిరుమలలో కనిపించారు.అటు మీడియా సైతం వారికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది.దువ్వాడ శ్రీనివాస్ వెంట అనుచరులు, కొంతమంది వైసీపీ నేతలు సైతం ఉన్నారు. అయితే దాదాపు భార్య మాదిరిగానే ఆమె తిరుమలలో శ్రీనివాస్ వెంట ఉండడం కనిపించింది. ఇటీవలే దువ్వాడ శ్రీనివాస్ హీరోగా వాలంటీర్ అనే సినిమాను రూపొందించారు మాధురి.దానిని యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేశారు. మధ్యలో స్కూటీపై ఆ జంట కనువిందు చేస్తూరూపొందించిన రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతంవారిద్దరూ కొత్త ఇంట్లో ఏకాంతంగా గడుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానిని నిజం చేసేలాఆ ఇద్దరు సన్నిహితులు రీల్స్ చేస్తూ కనిపించడం విశేషం. ఇప్పుడు ఏకంగా తిరుమల శ్రీవారి సన్నిధిలో సైతం ప్రత్యేక పూజలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. దువ్వాడ వాణి విడాకులు ఇస్తే తాము పెళ్లి చేసుకుంటామని ఇది వరకే మాధురి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే వీరి బంధం పై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# అంతర్జాతీయ విప్లవ కెరటం

# చేగువేరా

## -నేడు ఆయన వర్ధంతి



**తిరుపతి-సూర్య వాస్తవం**

క్యూబా సోషలిస్టు విప్లవంలో తరతరాలుగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు చేగు వేరా. సామ్రాజ్య వాదానికి సింహస్వప్నంగా నిలిచాడు. అందుకే గొప్ప విప్లవకారుడయ్యాడు. 1928లో అర్జెంటీనాలో రోసిరోలో జన్మించాడు. ఇంజనీరింగ్ విద్య చదువుతున్నప్పుడు వ్యాధిగ్రస్తుల బాధలను చూసి చలించిపోయిన చేగువేరా ఇంజనీరింగ్ విద్యని మధ్యలో నిలిపివేసి బ్యూనస్ ఎయిర్స్‌లో వైద్యవిద్య అభ్యసించాడు. చదువు పూర్తయ్యాక లాటిన్ అమెరికా అంతటా పర్యటించాడు. ఉత్తర అమెరికాలో రైతులు, బొగ్గుగని కార్మికులు పీడిత తాడిత ప్రజల దుర్భరమైన జీవితాలను, నరకయాతన చూసి చలించిపోయాడు. అమెరికా సిఐఎ ప్రోద్బలంతో జాకబ్ అర్బంజ్ ప్రభుత్వాన్ని కూల దోసిన తీరు చేగువేరా ప్రత్యక్షంగా కళ్ళారా చూసాడు. మెక్సికో వెళ్లి నియంత బాటిస్టాను కూలదోసేందుకై పోరాడుతున్న క్యూబా విప్లవకారులతో అక్కడే పరిచయాలు పెంచుకున్నాడు. 1955 జూలైలో చేగువేరా ఫీడల్ కాస్ట్రోను కలుసుకున్నాడు. కాస్ట్రో వ్యక్తిత్వం ఆయనకు ఎంతో నచ్చింది. వారితో పాటు పోరాటంలో చేరాడు. క్యూబనే?ల అతనికి 'చే' అని పేరు పెట్టారు. అర్జెంటీనాలో ఆత్మీయులను ప్రేమగా పిలిచే పేరు అది. 1955 ఆగస్టు 19న చేగువేరా హిల్టా గజ్యా అనే ఆర్థికవేత్తను వివాహం చేసుకున్నాడు. చేగువేరా క్యూబా విప్లవకారులతో కలిసి విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1958 డిసెంబర్ చివరకు తిరుగుబాటు సేనలు శాంతా క్లారా పోరాటంలో విజయం సాధించారు. ఇది గొప్ప మలుపు తిప్పింది. 1959 జనవరి ఒకటవ తేదీన క్యూబా దేశంలో నూతన సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. చేగువేరా క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల గల గొప్ప సిద్ధాంతకర్త. ఆస్తమా అనునిత్యం వేధిస్తున్నా విప్లవోద్యమంలో వెనకడుగు వేయలేదు. 1959 క్యూబా విప్లవ అనంతరం చేగువేరా క్యూబా ప్రభుత్వంలో అనేకమైన కీలక పదవులు సమర్ధవంతంగా నిర్వహించాడు. 1965 తరువాత క్యూబా కమ్యూనిస్టు పార్టీగా అవతరించింది. 1965లో ఆఫ్రికా వెళ్లి కాంగోలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. కాంగోలో పాట్రిస్‌లు ముంబా నాయకత్వాన ప్రగతిశీల ప్రభుత్వం ఏర్పడితే అమెరికా దాన్నికూలదోసి ఆయనను హత్య చేయించింది. 1966 నవంబర్‌లో మారువేషంలో ఐరోపా మీదుగా బొలీవియా బయలుదేరి వెళ్లాడు. బొలీవియా వెళ్లే ముందు ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా ప్రజల సంఘీభావ సంస్థను ఉద్దేశించి చేగువేరా ఒక సందేశాన్ని పంపించాడు. చిలీ అర్జెంటీనా, పరుగ్వే సరిహద్దులో గెరిల్లా స్థావరం ఏర్పరుచుకున్న చేగువేరా బొలీవియా సైనిక ప్రభుత్వంపై 11 మాసాలపాటు విప్లవ పోరాటం సాగించాడు. ఆయన టీంలోని యాభైమందిలో 17మంది క్యూబన్లు ఉండేవారు. చేగువేరా ఎక్కడినుంచి పోరాడుతున్నది ఎవ్వరికీ తెలియదు. చేగువేరా క్యూబా రాయబారిగా, రష్యా, చైనా తదితర అనేక దేశాలు పర్యటించిన ఆయన భారత్‌ను పర్యటించారు. ఆనాటి ప్రధాని నెహ్రూను కలుసుకున్నాడు. బానిసత్వంలో మగ్గిపోతున్న బొలీవియన్లకై పోరాటం చేయాలని చేగువేరా నిర్ణయించుకున్నాడు. చేగువేరా గెరిల్లాలతో ఒక లోయలో ప్రవేశించారు. దీనిని గమనించిన సైన్యం నలువైపులా లోయని చుట్టుమట్టి చేగువెరాను

# మద్యం దుకాణాలకు దరఖాస్తులు అంతంతమాత్రం

**విజయవాడ-సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం కొత్త లిక్కర్ పాలసీ తీసుకు వచ్చింది. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు అంతా జే బ్రాండ్లను దింపి ప్రజల ఆరోగ్యాలను నాశనం చేశారని.. ప్రభుత్వం గుప్పిట్లోనే అన్ని పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ వచ్చారు. దానికి తగ్గట్లుగానే టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే మద్యం విధానాన్ని మార్చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకారం కొత్త పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు రెండేళ్ల పాటు కేటాయించేందుకు అప్లికేషన్లు ఆహ్వానించారు. అయితే ఈ దుకాణాల కోసం పెద్దగా డిమాండ్ ఉండటం లేదు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయాలంటే రెండు లక్షల రుపాయలు పెట్టి అప్లికేషన్ కొనాలి. అది నాన్ రిఫండబుల్ .అంటే లాటరీలో మద్యం దుకాణం వచ్చినా రాకపోయినా ఆ మొత్తం ప్రభుత్వానికే చెందుతుంది. తెలంగాణలో ఎన్నికలకు ముందు అక్కడి ప్రభుత్వం ఇలాగే దుకాణాల కోసం అప్లికేషన్లు ఆహ్వానిస్తే రెండు వేల కోట్లకుపైగా వచ్చాయి. ఏపీలోనూ అలాగే వస్తాయని అనుకున్నారు. కానీ చివరి తేదీ సమీపస్తున్నా పెద్దగా స్పందన కనిపించడం లేదు. ఇప్పటి వరకూ అప్లికేషన్ల ఫీజుగా రెండు వందల కోట్ల వరకే వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఏరియాలో మద్యం దుకాణం కోసం మూడు అప్లికేషన్లు వస్తే మూడింటిలోనూ లాటరీ తీసి ఒకరికి ఇస్తారు. ఇక్కడే వ్యాపారులు అతి తెలివి చూపిస్తున్నారని.. అప్లికేషన్లు తమ ఏరియాలో ఎవరు కొనుగోలు చేస్తారో వారికి ముందుగానే ఆఫర్లు ఇస్తున్నారని చెబుతున్నారు. ఓ ముగ్గురు మాత్రం.. తమలో ఎవరికి వచ్చినా సరే ముగ్గురు పార్టనర్లుగా ఉండి మద్యం దుకాణం నడిపించుకోవచ్చన్న ఒప్పంతో రింగ్ అయి ఆ ముగ్గురే దరఖాస్తులు పెడుతున్నారు. ఇతరులు మాత్రం మధ్యలోనే వెనక్కి వెళ్లిపోతున్నారు. ఈ వ్యాపారుల్లో టీడీపీ నేతలు, వారి అనుచరులు ఎక్కువగా ఉన్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణం వృతే.. భారీగా ఆదాయం వస్తుంది కాబట్టి.. చాలా కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు వాటిని దక్కించుకునేందుకు అధికార దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాలకు అప్లికేషన్లు తక్కువగా వస్తూండటంతో తెర వెనుక ఏం జిరగిందన్నదనిపై ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నారు. అప్లికేషన్ పెట్టుకోవాలని అనుకంటున్న వారిని ఎవరైనా అడ్డుకున్నట్లుగా తేలితే కఠఇన చర్యలు తీసుకుంటామని సంకేతాలు పంపుతున్నారు. అలాగే ఎవరూ రింగ్ కావొద్దని




ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని నేరుగానే చెబుతున్నారు. అయితే చాలా మంది ఎమ్మెల్యేలు ఈ దందాకు దూరంగా ఉన్నప్పటికీ.. కొంత మంది మాత్రం.. ఇదే అవకాశం అనుకని.. రింగ్ అయ్యేలా వ్యాపారుల్న ?సిద్ధం చేస్తున్నరని చెబుతున్నారు. అప్లికేషన్ల గడువు ముగిసేలోగా ప్రభుత్వం అనుకున్న విధంగా స్పందన రాకపోతే గడువు పొడిగించే అవకాశం ఉంది.

ప్రతి జిల్లాలో ఎమ్మెల్యేలు కలుగ చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో అయితే ఒడిస్సా సరిహద్దు నియోజకవర్గాల్లో షాపులకు ఎటువంటి దరఖాస్తులు వేయవద్దని ఓ కీలక నేత ఆదేశాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఒడిస్సా కు చెందిన ఓ ఎమ్మెల్యే తండ్రికి షాపులన్నీ వదిలేయాలని సదరు ప్రజాప్రతినిధి ఆదేశాలిస్తున్నట్లు సమాచారం. అదే జిల్లాల్లో రెండు నియోజకవర్గాల ముఖ్య ప్రజా ప్రతినిధులు ఇటీవల విశాఖలో మద్యం వ్యాపారులతో సమావేశం అయ్యారు. తమ నియోజకవర్గంలో దరఖాస్తులు చేసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. పల్నాడు గుంటూరు, కృష్ణాజిల్లాలో అయితే ముఖ్య నేతలు రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార పార్టీ నేతలకు భయపడి వ్యాపారులు ఎవరు ముందుకు రావడం లేదు.

### ప్రభుత్వ ఆదేశాలు బే ఖాతరు

మద్యం పాలసీలో ఎటువంటి అవకతవకలు జరగవని ప్రభుత్వం చెబుతోంది. మద్యం షాపుల కేటాయింపులో తల దూర్చవద్దు కూడా ఎమ్మెల్యేలకు స్పష్టంగా ఆదేశించినట్లు తెలుస్తోంది. అయినా సరే ఎక్కడికక్కడే ఎమ్మెల్యేలు ఇందులో తలదూర్చుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఓ 961 షాపులకు కనీసం ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం విశేషం. తిరుపతి జిల్లాలో అయితే 133 షాపులకు సంబంధించి దరఖాస్తులకు భూమి రాలేదు. నెల్లూరు జిల్లాలో 84, కాకినాడ జిల్లాలో 58, ప్రకాశం జిల్లాలో 60, శ్రీ సత్య సాయి జిల్లాలో 60, విశాఖ జిల్లాలో 60 దుకాణాలకు ఒక్క దరఖాస్తు కూడా రానట్లు తెలుస్తోంది. 3396 షాపులకు గాను.. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు 8274 మాత్రమే. అయితే విజయనగరంలో మాత్రం మద్యం దుకాణాలకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడం విశేషం. అయితే మిగిలింది మూడు రోజులు మాత్రమే కావడంతో భారీ ఎత్తున దరఖాస్తులు దాఖలయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటివరకు వచ్చిన 8274 దరఖాస్తుల ద్వారా 165 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. అయితే ఈపాటికే 30 వేల దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. కానీ ఆ అంచనాలు తలకిందులు అయ్యాయి. కనీస స్థాయిలో కూడా దరఖాస్తులు రాకపోవడం విశేషం.

# షర్మిళ రివర్స్ బాణం

**విజయవాడ-సూర్య వాస్తవం**

ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిళ స్పీడ్ పెంచారా.. ఒక వైపు కూటమికి, మరోవైపు వైసీపీకి తన కామెంట్స్ తో షాకిస్తూ.. రాజకీయంగా బలోపేతం కానున్నారా.. పక్కా వ్యూహంతో ఏపీలో కాంగ్రెస్ ను బలమైన పార్టీగా నిలపాలన్న తన లక్ష్యం వైపు షర్మిళ సాగుతున్నట్లు ఏపీ కాంగ్రెస్ ముఖచిత్రం కనిపిస్తోంది.మొన్నటి వరకు తన అన్న మాజీ సీఎం జగన్ లక్ష్యంగా.. విమర్శల వర్షం కురిపించిన షర్మిళ.. తన గురి కూటమి వైపుకు తిప్పినట్లు ఉందని తాజాగా ఆమె విమర్శలను గమనిస్తున్న రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కొరకు తాను ముందుంటానంటూ కామెంట్ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి షర్మిళ ఘాటుగానే స్పందించారు.అధికారం లేని సమయంలో ఒక వేషబాష, అధికారం వచ్చాక మరో రకం వేషబాష కరెక్ట్ కాదంటూ షర్మిళ అన్నారు. అంతేకాకుండా ఒకే మతానికి మీరు మద్దతిస్తే.. మిగిలిన మతాలు ఏమి కావాలని ప్రశ్నలు సంధించారు. ఇప్పుడు వరాత్రం ఏకంగా సీఎం చంద్రబాబుకు విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించి షర్మిళ కౌంటర్ గట్టిగానే ఇచ్చారన్నది టాక్.ఆ లేఖను ఇప్పుడు షర్మిళ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసి మరీ.. మీరు ఢిల్లీ వెళు తున్నారు.. కేంద్ర పెద్దలను విశాఖ ప్రైవేటీకరణ పై నిలదీయండి. లేకుంటే మద్దతు ఉపసంహరణ అంటూ డిమాండ్ పెట్టండి. ఆంధ్రుల హక్కు ముఖ్యమా? లేక బీజేపీతో పొట్టు ముఖ్యమా అంటూ ప్రశ్నించారు. అంతటితో ఆగక విశాఖ ఉక్కు ముఖ్యమా ? లేదా ఎన్డిఏ లో పదవులు ముఖ్యమా ? మాట మీద నిలబడే సిఎం అవుతారా ? లేక మోసగాడు గా ముద్ర వేసుకుంటారా ? తేల్చుకోండని ట్వీట్ చేశారు.కార్మికులకు విజయదశమి కానుకగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేస్తున్నట్లు, 14 వేల మంది కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీ కరిస్తున్నట్లు, భూములు కోల్పోయిన 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు, 23 వేల ఎకరాల్లో ఒక్క ఎకరా కూడా అమ్మేది లేనట్లు, అధికారిక ప్రకటన చేయించాలని, లేకుంటే ఎన్డిఏ కూటమి నుంచి వైదొలగాలని సీఎం చంద్రబాబుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.మరి షర్మిళ చేసిన ఈ ట్వీట్ కి టీడీపీ నుండి ఎటువంటి సమాధానం వస్తుందో కానీ.. ఇటీవల షర్మిళ తనదైన శైలిలో ఛాన్స్ దొరికినప్పుడల్లా కూటమి, వైసీపీ లక్ష్యంగా మాటల తూటాలు పేలుస్తున్నారు.



# బహుజన సిద్ధాంతకర్త కాన్షీరాం

## -నేడు ఆయన వర్ధంతి

**కడప-సూర్య వాస్తవం:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిజమైన వారసుడు, బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం అని చెప్పవచ్చు.బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు.( 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. "కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు.భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు. రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్.



రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు.. రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్ధతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు. "ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు." ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళు ,, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు. సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు పూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేత్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికీ కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు. దళిత బహుజనుల విముక్తికి పరిష్కారం రాజ్యాధికారమేనని నమ్మాడు. లక్ష్య సాధనకు ఉద్యోగం ఆటంకంగా ఉందని భావించి సైంటిస్ట్ ఉద్యోగం వదిలేసాడు. కరపత్రాలు చేతబట్టుకుని పల్లెలవైపు నడిచాడు.

కాన్షిరామ్ రాజకీయ పోరాటానికి ఢిల్లీ వేదికయ్యింది. కాన్షిరామ్ దృష్టి ఢిల్లీ పీఠం మీదనే ఉండేది. కాబట్టి సైకిల్ యాత్రలు ఎక్కడ నుంచి మొదలుపెట్టినప్పటికీ చేరుకునేది ఢిల్లీకే.ఉద్యమానికి అవసరమైన నిధులకోసం ఉద్యోగులను సమీకరించాడు. వారితో బామ్ సెఫ్‌ను 1978లో ప్రారంభించాడు." నీవు జన్మించిన సమాజానికి బదులుగా కొంత ఇవ్వు" అనే నినాదంతో సుమారు 20 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులను సమీకరించాడు. చెప్పులుకుట్టేవారు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు నెలజీతంలో నుంచి, రోజువారీ పనిలో నుండి కొంత దాచిపెట్టి ఇచ్చిన డబ్బును సమీకరించాడు. దళిత్ శోషిత సమాజ్ సంఘర్షణ సమితిని 1981లో ప్రారంభించి బహుజనులందరిని ఏకం చేసాడు. అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 , 1984 లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని రూపొందించి, బహుజనులకు రాజ్యాధికార దిశను కల్పించాడు. బహుజన రాజ్యాధికారం అనే సమరంలో కార్యకర్తలు నిజాయితీ పరులుగా, ప్రజలకు విధేయులుగా ఉండాలని చెప్పేవారు. ఎప్పుడు కూడా ఎవరికి లొంగిపోకూడదని నొక్కి చెప్పేవారు. విధేయత, లొంగిపోవడం వేరు వేరు అర్థాలు. విధేయత అనేది ప్రజలపట్ల నిబద్ధత కాగా లొంగి ఉండటం బానిసత్వం అని అనేవారు. కాన్షిరామ్ మాటలతో పాటు ఆచరణకు ప్రాధాన్యతనిచ్చేవాడు.ఈ సమాజానికి కావలసింది త్యాగధనులు అని అనేవాడు. ప్యాంటు చొక్కా వేసుకునీ, విజ్ఞానవంతులు పల్లెలకు వెళ్లి తమ సమాజమును ఏకం చేయాలనీ కాన్షిరామ్ ఆచరించి చూపించిన కాన్షిరామ్ అక్టోబర్ 9, 2006న గుండెపోటుతో న్యూఢిల్లీలో మరణించాడు.

# మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు













**తిరుమల-సూర్య వాస్తవం**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

**మోహినీ అవతారం-మాయా మోహ నాశనం**

ఈ అలంకారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని స్వామివారు ఈ రూపంలో చాటి చెబుతున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కిక్లి, గర్భ, హెూజాగిరి నృత్యాలతో అలరించిన కళాబృందాలు**

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఉత్తర భారతదేశం నుండి వచ్చిన కళాకారుల ప్రత్యేకమైన జానపద కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వాటిలో పంజాబ్‌లోని కిక్లి, త్రిపురలోని హెూజాగిరి, గుజరాత్‌లోని గర్భా నృత్యాలు వాహనాల సేవలో ప్రత్యేకంగా నిలిచాయి. శ్రీవారి మోహిని అవతారం ముందు 14 రాష్ట్రాలకు చెందిన 490 మంది కళాకారులు ప్రదర్శన ఇచ్చారు.

















## 'వృత్తి విద్య కోర్సులతో స్వయం ఉపాధి



**పామిడి-సూర్య వాస్తవం:** పామిడి మండలం మోడల్ స్కూల్ నందు వృత్తి విద్య కోర్సులు చేయదం వల్ల విద్యార్థులు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవచ్చని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వై అరుణ అన్నారు. వృత్తి విద్యా కోర్సు చేస్తున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమం 2 తేదీ నుండి నిర్వహిస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సు నును బేకరి యందు తమరు చేసే ఐ టమ్స్ గురించి విధ్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన




**నార్పల సూర్య వాస్తవం:** రబీలో రైతులు సాగుచేసే మొక్కజొన్న,వేరుశనగ పంటల గురించి వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించారు.మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని హెచ్. సోధన పల్లి , గంగనపల్లి గ్రామాలను సందర్శించారు. రబీ కాలములో సాగు చేసే మొక్కజొన్న, వేరు శనగ పంటలో ఏ విధంగా సస్యరక్షణ చేయాలని అవగాహన కల్పించారు. అలాగే భూసార పరీక్ష పత్రాల గురించి రైతులకు అవగాహన కలిగించారు. భూసార పరీక్షల వల్ల ఎరువుల వాడకం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి,రైతు శిక్షణ కేంద్రం అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు శైలజ కుమారి,సహాయ వ్యవసాయ సంచాలకులు, తాడిపత్రి డివిజన్ చంగల్ రాయుడు, మండల వ్యవసాయ అధికారిసి.చన్న వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారిరాము, గ్రామ వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ శాఖ సుశీల గంగనపల్లి పంచాయతీ సర్పంచ్ కుల్లాయి రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఈవోని కలిసిన టిడిపి నాయకులు



**పామిడి-సూర్య వాస్తవం:** పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణ టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పామిడి పట్టణానికి నూతనంగా వచ్చిన ఈవో గోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ పామిడి పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడపాలని ఈవో తెలియజేశారు, ఈవో మాట్లాడుతూ పామిడి పట్టణాన్ని కచ్చితంగా అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, వడ్డే శివ, కరూరు శివ శంకర్, మహమ్మద్ రఫీ, రవి,మాజీ నల్లబోతుల శీనా, రంగనాయకులు,వెంకటరమణ, తిమ్మప్ప,గంప మల్లయ్య,ఓబులేసు, వాల్మీకి అశోక్,శివ అభిరామ్, వెంకటేష్ చౌదరి,తదితరులు పాల్గొన్నారు..

## మహాలక్ష్మి అలంకారంలో శ్రీ శ్రీ తరిమేల ముత్యాలమ్మ తల్లి



**సింగనమల-సూర్య వాస్తవం:** సింగనమల మండలం తరిమెల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ తరిమెల ముత్యాలమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 6 రోజు మంగళవారం శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శ్రీ శ్రీ తరిమేల ముత్యాలమ్మ తల్లి దర్శనమిచ్చింది తరిమెల గ్రామ పెద్దలు మరియు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శనానికై భక్తులు వచ్చారు.

## అమ్మవారిని దర్శించుకున్న యువ పారిశ్రామికవేత్త బోగే భార్గవ్ రెడ్డి



**అనంతపురం -సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని స్థానిక 4 వ రోడ్డు లో దసర నవ రాత్రుల సందర్భంగా కొలువు దీరిన అమ్మవారిని యువ పారిశ్రామికవేత్త బోగే భార్గవ్ రెడ్డి దర్శించు కున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరికీ కలగాలని తాను ప్రార్థించినట్లు భార్గవ్ చెప్పారు.

## నూతన ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షలు విరాళం



**రాయదుర్గం-సూర్య వాస్తవం:** నూతన ఆలయం నిర్మాణం కొరకు ధర్మస్థలం దేవాలయం ట్రస్ట్ నుండి మూడు లక్షల రూపాయలు చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులకు ధర్మస్థలం ట్రస్ట్ వారు మూడు లక్షల చెక్కును అందజేశారు. మండల పరిధిలోని డి హీరేహాళ్ మండలంలో పురాతన చౌడేశ్వరి దేవి ఆలయ ఓమును నూతనంగా నిర్మిస్తుం డడంతో ధర్మస్థలం ట్రస్ట్ వారు 3 లక్షల రూపాయలు నిర్మాణం కొరకు అందించారు. శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం నిర్మాణం కొరకు దేవాంగ కులస్తులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త వీర శేఖరప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వీర శేఖర్ అప్ప మాట్లాడుతూ... మా పూర్వీకులు గత 30 సంవత్సరాల నుండి దేవాంగ కులస్తులు దేవి మాతను పూజిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం దేవి మాత ఉత్సవాలతో పాటు ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు, దేవాంగ కులస్తులు అహర్నిశలు శ్రమిస్తూ ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ధర్మస్థల ట్రస్ట్ మెంబర్ కు సన్మానించి, ధర్మస్థల ఆలయ ట్రస్ట్ కు కృతజ్ఞతలు దేవాంగ కులస్తులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రైతుల సమస్యలపై ఢిల్లీలో గళమెత్తిన సోమశేఖర్ రెడ్డి



**హిందూపురం టౌన్-సూర్య వాస్తవం:** భారతీయ కిసాన్ యూనియన్(ఎ) ఆధ్వర్యంలో విజయ్ ఘాట్ న్యూ ఢిల్లీలో జరిగిన సభలో దేశ మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి పుష్పాంజలి సమర్పించి రైతుల శ్రేయస్సు కొరకు తీసుకున్న కొన్ని నిర్ణయాలు వచ్చేనెల 10వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు భారతదేశ నలమూలన నుండి లక్ష మంది రైతులతో భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రైతుల తరుపున సమస్యలపై ఢిల్లీ లో భారతీయ కిసాన్ యూనియన్ (ఎ)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దాళవాటం సోమశేఖర్ రెడ్డి ప్రసంగించారు. దేశ రైతుల శ్రేయస్సు కొరకు ముఖ్య డిమాండ్లు దేశంలో పండించే అన్ని పంటలను కొనుగోలుకు చేసేలా చట్టం తీసుకురావాలని కోరారు. విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల నకిలీ తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కఠిన చట్టాలను చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ యూనియన్(ఎ) జాతీయ అధ్యక్షులు రిషి పాల్ అంబావాత్, జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణ భారత సమన్వయకర్త యంయం ముస్తాఖ్ వాజీద్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు, పలు రాష్ట్ర అధ్యక్షులు, పలు జిల్లాల అధ్యక్షులు, రైతు నాయకులు శ్రేయోభిలాషులు రైతు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. హిందూపురం వాసి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కుల కోసం గళం ఎత్తి ఢిల్లీ లో మాట్లాడినందుకు హిందూపురం ప్రజా సంఘాలు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రైతు సంఘం నాయకులు రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతదేహానికి నివాళులర్పిస్తున్న కాల్వ భరత్

**గుమ్మగట్ట-సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండలం భూపసముద్రం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తల లింగాయత్ లేపాక్షి మరణవార్త తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు



కాలవ భరత్ గ్రామానికి చేరుకొని లేపాక్షి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం లేపాక్షి కుటుంబ సభ్యులను ఓదార్చి తెలుగుదేశం పార్టీ మీకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు దహన సంస్కారాలకు లేపాక్షి కుటుంబ సభ్యులకు10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాలవ భరత్. కార్యక్రమంలో గుమ్మగట్ట మండల క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న , వీరాపురం సర్పంచ్ నాగరాజు,డీలర్ సత్యనారాయణ,బెలోడు సంజీవ,పై దొడ్డి రాజు,గ్రామ నాయకులు గోవిందప్ప వన్నూరు స్వామి అనిల్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొని లేపాక్షి మృతదేహానికి నివాళులర్పించారు.

## ఎంపీడీవోను కలిసిన ఆర్ఆర్ రమేష్



**పామిడి-సూర్య వాస్తవం:** మంగళవారం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం ఎంపీడీఓ కార్యాలయం నందు నూతన ఎంపీడీఓ తేజోష్ణ మరియు ఈఓ ఆర్ డి రాజేంద్ర కృష్ణ కుమార్ లను మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయం నందు టీడీపీ నాయకుడు ఆర్ ఆర్ రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు,రమేష్ నాయక్, సుంకప్ప,వెంకటేష్, దేవదాసు, పల్లె శ్రీనివాసులు, వడ్డే సుదర్శన్, నాగభూషణ్, శ్రీనివాసులు, వీరాంజనేయులు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు



**రాయదుర్గం-సూర్య వాస్తవం:** కనేకల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు బదిలీ అయ్యారు . ప్రభుత్వ అధికారులు కష్టపడి పని చేస్తేనే గుర్తింపు వస్తుందని ప్రజలకు మంచి పాలన అందించగలమని తాసిల్దార్ ఫణి కుమార్ అన్నారు .కనేకల్ మండలం తహసిల్దార్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బదిలీ వీడ్కోలు పలికారు. డిప్యూటీ తాసిల్దార్ రఘురామిరెడ్డి సర్వేర్ రామ్మోహన్ సీనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి వీఆర్వో ప్రభాకర్ రఘునాథ్ రమేష్ ప్రదీప్ రంగప్ప నాయుడు కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది వారి వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మారమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు



**రాయదుర్గం-సూర్య వాస్తవం:** కనేకల్ పట్టణంలో వెలసిన మారెమ్మ దేవాలయం మరియు తాయమ్మ దేవాలయంలో అమ్మవారు దేవర జాతర ఉత్సవాల్లో రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు తెలుగుదేశం పార్టీ నాయకులు నాగభూషణం గోపాల్ నాగరాజు శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. మారెమ్మ దేవాలయంలో ఉదయాన్నే గంగను తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన వీధుల గుండా అమ్మవారిని తలపై ఉంచుకొని మేళతాళాలతో డబ్బులతో ప్రధాన వీధుల గుండా అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి మహిళలు కుటుంబాన్ని మోస్తూ హారతి పట్టారు ఈ సందర్భంగా మారెమ్మ తాయమ్మ దేవాలయాల లో అమ్మవారికి పొట్టేళ్లను బలి ఇచ్చి వారి మొక్కులను తీర్చుకున్నారు ప్రతి ఏటా దసరా ఉత్సవాల్లో భాగంగా మారెమ్మ దేవర జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ సభ్యులు నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద రాజులు కలేకుర్తి లాలెప్ప గుడి గుండ్ల గంగాధర అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో బీటీపి కాల్వ ప్రాజెక్టు పనులు



**రాయదుర్గం-సూర్య వాస్తవం:** భైరవంతిప్ప కాలువ ప్రాజెక్ట్ పనులను త్వరలో పనులు ప్రారంభించేలా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు మంగళవారం కాల్వ శ్రీనివాసులు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గుమ్మగట్ట మండలం భైరువంతిప్ప కాల్వ పనులను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు వారు ఇరువురు కలయిక చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి బీటిపి ప్రాజెక్టు పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోనున్నట్లు రెండు నియోజకవర్గ ఎమ్మెల్యేలు చర్చించారు. గత ప్రభుత్వంలో రైతులను ఆదుకుంటామని, భైరవ తిప్ప ప్రాజెక్టు పనులను ప్రారంభించి రైతులకు నీరు అందిస్తామని గత ప్రభుత్వం చేసిన వాగ్దానం శూన్యం కావడంతో, అధికారంలో చేపట్టిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు రైతులకు అండగా నిలిచి రైతులకు నీరు అందించేలా భైరవాన్ తిప్పం ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు , కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు , దాదాపుగా ఈ విషయంపై గత కొద్దిరోజుల నుండి చర్చిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. త్వరలో భైరువంతిప్ప ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు కృషి చేయడంతో రెండు నియోజకవర్గ రైతులు ఆనందానికి వెలువలేదని చెప్పుకోవచ్చు.

## ధర్మవరం సీఐ తల్లి హత్య



**అనంతపురం క్రైం-సూర్య వాస్తవం:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం వన్ టౌన్ సీఐ తల్లి స్వర్ణకుమారి కిడ్నాప్ వ్యవహారం విషాదాంతమైంది.ఆమెను కిడ్నాపర్ హత్య చేశాడు.ఎదురింట్లో ఉండే వెంకటేశ్ అనే వ్యక్తితో కలిసి సెప్టెంబర్ 29న ఓ స్వామి వద్ద మంత్రించుకునేందుకు స్వర్ణకుమారి వెళ్లారు.అయితే వీరి మధ్య వివాదం చెలరేగడంతో వెంకటేశ్ ఆమెను కిడ్నాప్ చేసి చంపేశాడు.వెంకటేశ్కు ఆమె నగదు ఇచ్చిందని, ఈ విషయంలో గొడవ చెలరేగి హత్య కు దారి తీసినట్లు తెలుస్తోంది.

## నేటి నుండి ఉపసర్పంచులకు శిక్షణ తరగతులు

**నల్లచెరువు-సూర్య వాస్తవం:** నేటి నుండి రెండు రోజులపాటు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలములోని ఉపసర్పంచులతోపాటు ఇద్దరు వార్డు సభ్యులకు రెఫ్రేషర్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ జి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక 2024-25లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్ గ్రామ పంచాయతీకి ఇద్దరు వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీలో సాధారణ కనీస పరిపాలన విధానం ఏపీపీ ఆర్ చట్టం1994 కింద శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పది అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. పేర్కొన్నారు. గ్రామంలో ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు విధులు, బాధ్యతలు, హక్కులు వంటి వాటిపై శిక్షణ ఉంటుందన్నారు.

## విద్యార్థినికి అభినందనలు




**సీకే దిన్నె -సూర్య వాస్తవం:** ప్రతినిధి మండల్ లెవెల్ లో 8,9,10 తరగతి విద్యార్థులకు షేర్ సెంటర్ వారు క్విజ్ నిర్వహించిన విషయం అందరికి తెలిసినదే. మండల స్థాయిలో రెయిన్ బో హై స్కూల్లో 10 తరగతి చదువుచున్న తవ్వా నవ్య కు మొదటి బహుమతి సాదించింది. మంగళవారం కె ఎస్ ఆర్ ఎమ్ ఇంజినీరింగ్ కాలేజ్ కడప లో షార్ డైరెక్టర్, మన జిల్లా విద్యాశాఖ అధికారి చేతులు మీదగా అవార్డు ను అందుకున్నారు. ఆ విద్యార్థి ని కరస్పాండెంట్ డాక్టర్ టి సుధాకర్ రెడ్డి అభినందించారు.

## నేడు దువ్వూరు మండల సర్వసభ్య సమావేశం



**దువ్వూరు, సూర్య వాస్తవం :** దువ్వూరుమండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూరేపు గురువారం జరిగే మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సభ భవనంలో ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతుం దన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు.కావున మండలంలోని జెడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.మండల అధికారులు తమ శాఖ పరిధిలో వచ్చే సమస్యలపై వివరించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

## ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు



**మైదుకూరు-సూర్య వాస్తవం:** ఖాజీపేట మండలం, పుల్లూరు పంచాయతీ, సర్వర్ ఖాన్ పేటకు చెందిన ఖాజీపేట మండలం పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అట్టామియా గారి మున్వర్ హుస్సేన్ మాతృ మూర్తి శ్రీమతి అట్టుమియా గారి షౌకత్ ఉన్నీసా గారి చహలమ్ (పెద్ద కర్మ) మంగళవారం మధ్యాహ్నం వారి స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమంకు వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు హాజరై ఆమె ఆత్మ కు శాంతి కలగాలని అల్లాహ్ ను ప్రార్థించారు.

## దాసరి గంగన్న యాదవ్ మృతికి రెడ్యం సోదరులు సంతాపం



**మైదుకూరు-సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, రావుల పల్లె పంచాయతీ పాటిమీది పల్లె గ్రామానికి చెందిన దాసరి గంగన్న యాదవ్ (70) ఆకస్మికంగా అనారోగ్యంతో మృతి చెందారు. వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు సోమవారం ఉదయం వారి స్వగృహంలో దాసరి గంగన్న యాదవ్ మృతదేహం పై పూల మల వేసి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు.

## జన్మదిన శుభాకాంక్షలు



**కడప-సూర్య వాస్తవం ప్రతినిధి:** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిఫ్ టీవీ కరెస్పాండెంట్ సర్దార్, సూర్య వాస్తవం దినపత్రిక జిల్లా ఇంచార్జ్ సయ్యద్ మొహిద్దిన్, కరీం, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టండి

- 14 నుండి పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు
- ప్రారంభోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా







**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** ఈ నెల 14 నుండి 20 తేది వరకు వారం రోజులపాటు నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమంలో నిర్దేశించిన అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, డ్వామా అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహణపై ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, అడవులు, సైన్స్, టెక్నాలజీ, పర్యావరణ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, డ్వామా పీడీ జనార్దన్ రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమంలో దాదాపు 90 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన 1024 పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని డిప్యూటీ సీఎంకు వివరించారు. ఉపాధి హామీ పథక నిధుల అనుసంధానంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, బిటి రోడ్లు తదితర పనులకు ప్రారంభోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేసిన 1026 పనులకు వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేసి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో "పల్లెపండగ - పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో నిర్దేశించిన పనులకు పెద్దఎత్తున శంకుస్థాపనలు చేయాలన్నారు. శంకుస్థాపన కోసం గ్రామ పంచాయితీలు, ఎమ్మెల్యేలవారీగా రోజువారీ రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి వరల్డ్ రికార్డ్ యూనియన్ అవార్డు అందుకున్నామన్నారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 2081 కోట్ల వేతన బకాయిలు జమ చేశామని మంత్రి తెలిపారు. 2024 - 25 ఏడాదికిగాను రూ.4,500 కోట్ల నిధులతో పనులకు గ్రామ సభల ఆమోదం పొందాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులకు పల్లె పండుగలో శ్రీకారం చుట్టామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు మంజురైన పనులకు పండుగ వాతావరణంలో భూమి పూజలు నిర్వహించా లన్నారు. ఉపాధి, ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన నిర్మాణాలు సంక్రాంతి పండుగలు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు జరుపు కోవాలని మంత్రి కలెక్టర్లను సూచించారు.

# దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

**కడప-సూర్య వాస్తవం :** దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ వైపే వున్నారని జమ్మూ కాశ్మీర్, హర్యానా ఎలక్షన్ ఫలితాలు చూస్తే అర్థమవుతుందని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. జమ్మూకాశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మెరుగైన ఫలితాన్ని సాధించడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని భావిస్తున్నట్లు అన్నారు. ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది అన్నారు. ఇదే స్ఫూర్తిగా రేపు రాబోయే మహారాష్ట్ర,ఢిల్లీ,బీహార్ ఎలక్షన్లలో కూడా కాంగ్రెస్ పార్టీ రాణిస్తుందని ఆమె దీమ వ్యక్తం చేశారు. మోడీకి రోజులు చెల్లయని రాబోయే రోజుల్లో ఎన్డీఏకు గడ్డు కాలం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎన్డీయే ప్రభుత్వం కుల, మత రాజకీయాలు మానుకొని , ప్రజలకు ప్రజాస్వామ్య పరిపాలన అందించాలని హితువు పలికారు. రేపు జరగబోయే మూడు రాష్ట్రాల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ మరింత మెరుగైన



ఫలితాలు సాధిస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి మాజీ ఉపాధ్యక్షులు బండి జకరయ్య పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ సత్తార్, పిసిసి మాజీ కార్యదర్శి సిరాజుద్దీన్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా బాధ్యులు డాక్టర్ శ్రీనివాసులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, చెప్పలి పుల్లయ్య విజయ కుమార్ సుబ్బారెడ్డి మైనుద్దీన్ రవీంద్రారెడ్డి జయ సుబ్బారెడ్డి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌళూరు రామకృష్ణా రెడ్డి వర్ధంతి

**హిందూపురం రూరల్-సూర్య వాస్తవం:** హిందూపూర్ రూరల్ చౌళూరు గ్రామంలో మంగళవారం వైసిపి మాజీ సమన్వయకర్త స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి రెండవ వర్ధంతి కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం ప్రజలు హాజరై ఘననివాళిలు అర్పించరు చౌళూరు రామక్రిష్ణ రెడ్డి కుటుంబ సభ్యులు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ కి వీరాభిమాని ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ వైసిపి బలోపేతం కోసం ఎంతగానో కృషిచేసిన రామకృష్ణారెడ్డి మన ముందు లేకున్నప్పటికీ ఆయన సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు స్థిరస్థాయిగా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో చౌళూరు రామక్రిష్ణ రెడ్డి కుటుంబ సభ్యులు నారాయణమ్మ మధుమతి రెడ్డి జ్యోత్స్న తషన్ రెడ్డి నాయకులు ఎంపీపీ రత్నమ్మ,లేపాక్షి వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి ఎంపీటీసీ కృష్ణవేణి రామక్రిష్ణ రెడ్డి సర్పంచ్ నంజప్ప, ఎక్స్ సర్పంచ్ రాజు,తిమ్మా రెడ్డి రంగనాథ్ సుధాకర్ రెడ్డి నారాయణ రెడ్డి గోపాల్ రెడ్డి ఓబుల్ రెడ్డి సుబ్బి రెడ్డి,బాబు రెడ్డి ఈరంపల్లి సుధాకర్ రెడ్డి అనిల్ రెడ్డి అజయ్ రెడ్డి తిమ్మి



రెడ్డి,సుధాకర్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి మజీద్ కొల్లప్ప చిలమత్తూరు సూర్యనారాయణ రామక్రిష్ణ రెడ్డి,రవి రెడ్డి, చంద్ర రాజు మంజు, అశ్వర్థప్ప, గంగాధరప్ప, ప్రకాష్, ఆనంద్ రాజేష్, బీ సురేష్ సునీల్ లక్ష్మీనారాయణ వాసు విజి ప్రసన్న మరియు చౌళూరు గ్రామప్రజలు యువకులు రామకృష్ణారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలియా 'నాటు నాటు' ఆట.. 'ఊ అంటావా మావా' పాట!

బాలీవుడ్ భామ ఆలియా భట్ RRR సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. తెర మీద తన పాత్ర కనిపించింది కాసేపే అయినా, మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ను వాడుకుంటూ తన సినిమాలను డబ్బింగ్ చేసి ఇక్కడ కూడా రిలీజ్ చేస్తున్నారు. ఆమె నటించిన బ్రహ్మాస్త్రం, గంగూబాయి కథియావాడి చిత్రాలు తెలుగులోనూ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు 'జిగ్రా' అనే సినిమాతో వస్తోంది అలియా. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా తెలుగు పాట పాడటమే కాదు, డ్యాన్స్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది.

పాన్ ఇండియాకి తెలుగు మార్కెట్ కూడా కీలకంగా మారడంతో ఆలియా భట్ తన 'జిగ్రా' సినిమాని టాలీవుడ్ లోనూ దూకుడుగా ప్రమోట్ చేస్తోంది. మంగళవారం హైదరాబాద్ లో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. దీనికి అలియాతో పాటుగా సౌత్ స్టార్ హీరోయిన్ సమంత, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్, హీరో రానా దగ్గుబాటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలియా ట్రిపుల్ పాటకు స్టెప్పులేయడమే కాదు, పుష్ప సాంగ్ పాడి అలరించింది.

'మగధీర' చిత్రంలోని ఒక్కొక్కరిని కాదు షేర్ ఖాన్ అనే డైలాగ్ చెప్పమని యాంకర్ సుమ కోరగా.. నేను ఏం చేయగలనో మీకు తెలుసంటూ RRR లోని 'నాటు నాటు' పాటకు డ్యాన్స్ చేసింది అక్కడున్న వారందరినీ నవ్వించింది ఆలియా భట్. అలానే 'పుష్ప' సినిమాలోని 'ఊ అంటావా మావా.. ఊహూ అంటావా' పాటను తెలుగులో పాడింది. సమంత కోసమే ఈ సాంగ్ పాడుతున్నట్లుగా చెప్పింది. దీనికి పక్కనే ఉన్న సామ్ సంతోషం వ్యక్తం చేయగా.. త్రివిక్రమ్ చప్పట్లు కొట్టి అలియాని ప్రశంసించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

ఇటీవల 'దేవర' ప్రమోషన్స్ లో భాగంగా ఎన్టీఆర్, కొరటాల శివతో నిర్వహించిన ఇంటర్వ్యూలో 'చుట్టమల్లే' పాట పాడింది అలియా భట్. ఇప్పుడు 'జిగ్రా' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తెలుగు పాటలకు ఆడి పాడింది. ఈ క్రమంలో ఆలియా భట్ మాట్లాడుతూ.. 'మంచి సినిమాను ప్రేమించడంలో ఎవరైనా తెలుగు ఆడియన్స్ తర్వాతే' అని కొనియాడింది. ఆన్ స్క్రీన్ ఆఫ్ స్క్రీన్ రెండింట్లోనూ సమంత ఓ హీరో అంటూ ఆకాశానికి ఎత్తేసింది. సామ్ తో కలిసి నటించడానికి మంచి స్క్రిప్ట్ రెడీ చేయాల్సిందిగా త్రివిక్రమ్ ను కోరింది. ఇదంతా చూస్తుంటే ఆలియా తెలుగు మీద బాగానే ఫోకస్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. దీనికి మన టాలీవుడ్ స్టార్స్ సైతం సపోర్ట్ గా నిలుస్తున్నారు. జిగ్రా చిత్రాన్ని తెలుగులో రానా దగ్గుబాటి విడుదల చేస్తున్నారు.



రీసెంట్ గా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లాంచ్ చేసిన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తమ్ముడు కోసం అక్క చేసే పోరాటం నేపథ్యంలో 'జిగ్రా' చిత్రం తెరకెక్కింది. ఇందులో అలియాభట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. వాసన్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమాని కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు. ఇది విజయ దశమి సందర్భంగా అక్టోబర్ 11న పాన్ ఇండియా వైడ్ గా థియేటర్లలో విడుదల కానుంది. మరి ఆలియా భట్ కు ఈ యాక్షన్ డ్రామా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## న్యాయం గెలిచింది.

### .నిర్మాతకు మూడేళ్లు జైలు!

నటి మాల్యామల్హోత్రా పెళ్లికి నిరాకరించిందని నిర్మాత యోగేష్ సింగ్ కత్తితో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ముంబైలోని ఓ కేఫ్ లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు మాల్వీ ఆరోపించింది. నాలుగేళ్లగా ఈ వ్యవహారం కోర్టులో ఉంది. తాజాగా దీనిపై కోర్టు తీర్పు చెప్పింది. మాల్వీ మల్హోత్రా అందించిన ఆధారాల ప్రకారం ఆమెపై దాడి చేసినట్లు కోర్టు విశ్వసించి సంచలన తీర్పునిచ్చింది. యోగేష్ సింగ్ కి మూడేళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా మాల్వీ మల్హోత్రా సంతోషం వ్యక్తం చేసింది. %-%గత నాలుగేళ్లగా పోరాటం చేస్తున్నాను. ఎన్నో ఒత్తిడిలు ఎదుర్కున్నాను. చాలా ఆటంకాలు ఎదురయ్యాయి. కానీ ఎట్టకేలకు న్యాయం గెలిచింది. నవరాత్రులు అనేవి న్యాయం, సత్యం తాలూకా విజయానికి ప్రతీక . జీవితంలో ఎప్పుడూ సరైన మార్గంలోఉంటే తప్పకుండా న్యాయం జరుగుతుంది. నాకు న్యాయం జరిగే వరకూ పోరాడే శక్తినిచ్చిన అమ్మవారికి ధన్యవాదాలు. నాపై దాడి జరిగిన నాటి నుంచి భయంతోనే బ్రతుకుతున్నాను చాలా మానసిక ఒత్తిడికి గురయ్యాను. శారీరక మచ్చలకంటే మానసిక మచ్చలే నన్ను ఎక్కువగా బాధించాయి. ఆ దాడి జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకూ నన్ను ఎవరో వెంబడిస్తున్నట్లే అనిపించింది. నాలో నా తండ్రి నిరంతరం ధైర్యం నింపారు. ఆయన మద్దతు ఎలాంటి తెరపీ లేకుండానే కోలుకున్నానుఅని తెలిపింది. మాల్వీ మల్హోత్రా తిరగబడరా సామీ చిత్రంలో రాజ్ తరుణ్ కి జోడీగా నటించిన సంగతి తెలిసిందే. అయితే మాల్వీ రాజ్ తరుణ్ ప్రియురాలు అంటూ లావణ్య ఆరోపించింది.



## ఓదెల విలేజ్ లో తమన్నా..

### ఎంతో ప్రశాంతంగా!

ఓదెల 2.. టాలీవుడ్ లో ప్రస్తుతం తెరకెక్కుతున్న క్రేజీ సీక్వెల్స్ లో ఒకటన్న విషయం తెలిసిందే. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా లీడ్ రోల్ పోషిస్తున్న ఆ హైలీ యాంటిసిపేటరీ సీక్వెల్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్ కు సీక్వెల్ గా వస్తున్న ఆ సినిమాకు అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. సంపత్ నంది టీమ్ వర్క్, మధు క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా గ్రాండ్ గా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే ఈ మూవీపై ఆడియన్స్ లో సాలిడ్ బజ్ క్రియేట్ అయింది. ఫస్ట్ లుక్ పోస్టర్స్, బిహైండ్ ద సీన్స్ గ్లింప్స్ ప్రేక్షకులను ఓ రేంజ్ లో ఆకట్టుకున్నాయి. కొన్ని నెలల క్రితం స్టార్ట్ అయిన షూటింగ్ ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. తాజాగా మేకర్స్ కొత్త షెడ్యూల్ ను స్టార్ట్ చేశారు. ఓదెల గ్రామంలో చిత్రీకరణ చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఫైనల్ షెడ్యూల్ తో తమన్నా పాల్గొన్నారు. అందుకు సంబంధించిన పిక్స్ ను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో మేకర్స్.. చివరి షెడ్యూల్ ను రూపొందించడానికి సహకరిస్తున్న ఓదెల గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఫైనల్ షెడ్యూల్ లో ఓదెల మల్లన్న ఆలయం, గ్రామంలోని అందమైన ప్రదేశాల్లో కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. తమన్నాతో పాటు మురళీ శర్మ, హెబ్బా పటేల్, యువ, ఇతర నటీనటులపై చిత్రీకరణ చేస్తున్నారు. ఫైనల్ షెడ్యూల్ ను త్వరగా పూర్తి చేయాలని మేకర్స్ చూస్తున్నారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొదలుపెట్టనున్నారు. అనంతరం థియేటర్లలో సినిమాను రిలీజ్ చేయనున్నారు. అయిదే ఓదెల-2లో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ కూడా ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్ బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చి మెప్పించిన అజనీష్ లోక్ నాథ్.. ఓదెల-2కు వర్క్ చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ డీవోపీగా, రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. మరి ఈ మూవీ.. ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందో వేచి చూడాలి.



## సుహాస్ చేస్తోన్న సినిమా నాగ చైతన్యతో!

సుహాస్ హీరోగా కొత్త దర్శకుడు సందీప్ రెడ్డి బండ్ల జకన అయితే గనక అనే ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. సమాజంలో ఓ మధ్యతరగతి వ్యక్తి తండ్రి కావడానికి ఏ విధంగా ఆలోచిస్తాడు? అలాంటి వ్యక్తి తండ్రి అయితే ఎదురయ్యే పరిణామాలు ఏమిటి అనే కథాంశంతో రూపొందిస్తున్నారు. కొడుకును పెంచే స్తోమత తనకు లేదని భావించే ఓ మిడిల్ క్లాస్ వ్యక్తి కథతో రూపొందిన ఈ చిత్రంలో ఎమోషన్స్ కి వపెద్ద పీట వేస్తున్నారు. ఇందులో సుహాస్ కి జోడీగా సంగీర్తన నటిస్తోంది. అయితే ఈ సినిమాని తొలుత అక్కినేని వారసుడు నాగచైతన్యతో తెరకెక్కించాలనుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ సంగతి స్వయంగా దర్శకుడే తెలిపాడు. ఆ కథేంటో ఆయన మాటల్లోనే.. ఈ చిత్రాన్ని హీరో నాగచైతన్యతో చేద్దాం అనుకున్నా. ఆయనతో కొంతకాలం జర్నీ కూడా చేశాను. ఈ సమయంలో ఆయనకు శేఖర్ కమ్ములతో లవ్‌స్టోరీ చిత్రం ఓకే కావడంతో బిజీ అయిపోయారు. అందుకే నాగ చైతన్య ఈ సినిమా చేయలేకపోయారు. అప్పుడు నిర్మాత రాజు సుహాస్‌ను సజెస్ట్ చేయడంతో ఈ సినిమా పట్టాలెక్కింది. ఇటీవల ఈ చిత్రం ప్రివ్యూను కొన్ని చోట్ల ప్రదర్శించాం. అందరి దగ్గరి నుంచి మంచి స్పందన వచ్చింది. యూనివర్శల్‌గా అందరూ కనెక్ట్ అయ్యే కథతో చేసిన సినిమా ఇది. ఈ కథను దిల్‌రాజు ఓకే చేసినప్పుడు సర్‌ప్రైజ్ అయ్యాను. ఆయన ఇలాంటి కథను ఒప్పుకుంటారని అనుకోలేదు.



ఇది తెలుగులో ఔట్ ఆఫ్ ది బాక్స్ ఐడియా. తెలుగులో ఎప్పుడూ ఇలాంటి సినిమా రాలేదు. ఇలాంటి కొత్త కథను తప్పకుండా తెలుగు ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారనే నమ్మకం వుంది. ఎందుకంటే మా గురువు ప్రశాంత్ నీల్ చెప్పినట్లుగా తెలుగు ప్రేక్షకులు దేవుళ్లు. సినిమా బాగుంటే తెలుగు ఆడియన్స్ విజయాన్ని అందిస్తారని నమ్మకం వుంది. ఈ సినిమాలో ఎలాంటి అడల్ట్ కంటెంట్ లేదు. మన కుటుంబంలో అందరూ డిస్కస్ చేసే అంశాన్ని ఇందులో చర్చించాం. నేను ప్రశాంత్ నీల్ దగ్గర పెద్ద కథలకు పనిచేశాను. ఆయన దగ్గర పనిచేసినప్పుడు రచయితగా అన్ని రకాల ఎమోషన్స్ రాశాను. కానీ నాకు అన్ని జోనర్ కథలతో సినిమాలు చేయాలని వుంది అన్నారు.



## కోహ్లీ, రోహిత్ కాదు..
## ఆ ఇద్దరే టీమిండియా సూపర్ స్టార్స్: బ్రియాన్ లారా

టీమిండియా మోస్ట్ ఎక్సైటింగ్ బ్యాటర్లు ఎవరా? అనే ప్రశ్నకు వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా ఆసక్తికర సమాధానం చెప్పాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీల పేర్లు చెప్పకుండా ఐపీఎల్ సూపర్ స్టార్ల పేర్లను సూచించాడు. గత దశాబ్దకాలం పాటు కోహ్లీ, రోహిత్ ప్రపంచ క్రికెట్‌ను శాసించారు. ఈ ఇద్దరి బ్యాటింగ్ చూసేందుకు ప్రేక్షకులు టీవీలకు అతుక్కుపోతారు.



అలాంటి బ్యాటర్ల పేరు చెప్పకుండా బ్రియాన్ లారా.. యశస్వి జైస్వాల్, అభిషఏక్ శర్మల పేర్లు సూచించాడు. ఈ ఇద్దరూ టీమిండియా భవిష్యత్తు సూపర్ స్టార్స్ అని చెప్పుకొచ్చాడు. కోహ్లీ, రోహిత్‌లా ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తారని కొనియాడాడు. ఎడమచేతి వాటం బ్యాటర్లు అయిన ఈ ఇద్దరూ అటాకింగ్ అప్రోచ్‌తో ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించాడు. 'టీమిండియా మోస్ట్ ఎక్సైటింగ్ క్రికెటర్స్ జైస్వాల్, అభిషేక్ శర్మ. ముందుగా ఈ ఇద్దరూ ఎడమచేతి వాటం బ్యాటర్లు. అంతేకాకుండా కుర్రాళ్లు. తమదైన శైలిలో అటాకింగ్ అప్రోచ్‌తో సొగసైన బ్యాటింగ్ చేస్తారు. గత రెండేళ్లుగా వారితో నాకు ఉన్న సంబంధం చాలా ప్రత్యేకమైనది. తమ బలాలను నమ్ముకొని ఒక్కో అడుగు ముందుకేయడం గొప్ప విషయం.

యశస్వి జైస్వాల్ ఎలాంటి పరిస్థితుల్లోనైనా బ్యాటింగ్ చేయగలడు. అతనికి ఆ సామర్థ్యం ఉంది. కరేబియన్ పిచ్‌లపై అతను బ్యాటింగ్‌ను చాలా దగ్గరగా చూశాను. ఆస్ట్రేలియా పిచ్‌లు కాస్త భిన్నంగా ఉంటాయి. బలాలను నమ్ముకొని ఆడితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించవచ్చు. ఆస్ట్రేలియా గడ్డపై యశస్వి జైస్వాల్ చెలరేగుతాడని ఆశిస్తున్నా.'అని ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టోర్నీ ప్రారంభం సందర్భంగా బ్రియాన్ లారా చెప్పుకొచ్చాడు.

భారత టెస్ట్ టీమ్‌లో కీలకంగా మారిన యశస్వి జైస్వాల్.. ఈ ఏడాది ఇప్పటి వరకు 66.35 సగటుతో 929 పరుగులు చేసాడు. ఇందులో రెండు శతకాలతో పాటు 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## మనమ్మాయిలు సెమీస్ చేరాలంటే..

- ఆస్ట్రేలియా - న్యూజిలాండ్ , రాత్రి 7.30 నుంచి
- స్టార్ నెట్‌వర్క్, డిస్నీ హాట్‌స్టార్‌లో
- ఇతర జట్ల ఫలితాలు కీలకం
- మహిళల టీ20 వరల్డ్‌కప్



దుబాయ్: మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో ఒక ఓటమి, ఒక గెలుపుతో భారత క్రికెట్ జట్టు గ్రూప్ 'ఎ'లో నాలుగో స్థానంలో ఉంది. కివీస్ చేతిలో ఆరంభ మ్యాచ్‌లో చిత్తుగా ఓడినందుకు నెట్ రన్‌రేట్ కూడా మైనస్‌లో కొనసాగుతోంది. మనకన్నా పాక్ మెరుగైన స్థానం (3)లో ఉండడం గమనార్హం. మరిప్పుడు.. హర్మన్‌ప్రీత్ సేనకు సెమీస్ అవకాశాలున్నాయా? అంటే పూర్తిగా లేవనీ కొట్టిపారేయలేం. ఇంకా ఈ గ్రూపులో ఆరు మ్యాచ్‌లు జరగాల్సి ఉన్నాయి. అప్పుడే సెమీసకు వెళ్లే జట్లపై స్పష్టత వస్తుంది. దీంట్లో ముందుగా భారత జట్టు శ్రీలంక, ఆసీసలపై భారీ తేడాతో విజయం సాధించాలి. ఆ తర్వాత కూడా ఇతర జట్ల ఫలితాలపైనే ఆధారపడాల్సి ఉంటుంది. లంకపై గెలిస్తే జట్టు మూడో స్థానానికి వెళుతుంది. అయితే మహిళల ఆసియాకప్ ఫైనల్లో ఇదే జట్టు చేతిలో భారత్ ఓడిన విషయం మరువరాదు. ఇక రెండేసి పాయింట్లతో ఉన్న ఆసీస-కివీస్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లో ఎవరు గెలిచినా రన్‌రేట్ ప్రకారం టాప్-2లోనే ఉంటారు. మరోవైపు ఆసీస్ ఫామ్ దృష్ట్యా కివీస్, పాక్‌లతో జరిగే మ్యాచ్‌ల్లో సులువుగానే నెగ్గే అవకాశాలున్నాయి. అదే జరిగితే గ్రూప్ టాపర్‌గా సెమీస్ చేరుతుంది. కానీ భారత్ సెమీస్ చేరాలంటే కివీస్ జట్టు తమ మిగిలిన మ్యాచ్‌లను గెలవాలని కోరుకోవాలి. అదే జరిగితే గ్రూప్ ఎ నుంచి కివీసతో పాటు భారత్ సెమీసకు వెళుతుంది. ఒకవేళ ఆసీస్ జట్టు కివీసపై గెలిచి.. భారత్ తన రెండు మ్యాచ్‌లను గెలిస్తే ఈ మూడు జట్లు ఆరేసి పాయింట్లతో ఉంటాయి. ఆ పరిస్థితిలో నెట్ రన్‌రేట్ మెరుగ్గా ఉన్న టాప్-2 టీమ్స్ సెమీస్ బెర్త్ దక్కించుకుంటాయి. ఏదేమైనా ఈ గ్రూపులో జరిగే చివరి మూడు మ్యాచ్‌లతో సెమీస్ బెర్త్‌పై స్పష్టత రానుంది.

## నయా బుల్లెట్
## నేలవల్లి ముకేష్

గుంటూరు శ్రీనగర్‌కాలనీకి చెందిన సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన నేలవల్లి ముకేష్ ఇప్పుడు తన నిఖార్సయిన గురితో దేశవ్యాప్తంగా సంచలనంగా మారాడు. మూడేళ్లుగా జాతీయ స్థాయిలో పతకాలను సాధిస్తున్నా ఈ 19 ఏళ్ల షార్ప్ షూటర్.. పెరూలో తాజాగా ముగిసిన జూనియర్ షూటింగ్ వరల్డ్‌కప్‌తో వెలుగులోకి వచ్చాడు. ఐదు స్వర్ణాలు సహా ఏకంగా ఏడు పతకాలు కొల్లగొట్టడంతో ముకేష్ పేరు మార్మోగుతోంది. 13 ఏళ్ల వయస్సులో పాఠశాల సమ్మర్ క్యాంప్‌లో సరదాగా షూటింగ్ నేర్చుకోవడం ప్రారంభించిన ముకేష్ అతి తక్కువ కాలంలోనే ఆ క్రీడపై మక్కువ పెంచుకున్నాడు. గుంటూరులోనే ఓనమాలు..: గుంటూరులోని ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్‌లో మాజీ షూటర్ సుబ్రహ్మణ్యం దగ్గర ఓనమాలు నేర్చుకోవడం ప్రారంభించాక ముకేషకు గురి కుదిరింది. 2017లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సీనియర్, యూత్, జూనియర్ విభాగాల్లో తన కంటే పెద్దవారితో పోటీపడి స్వర్ణాలు సొంతం చేసుకోగా, సౌత్ జోన్‌లో జరిగిన పోటీల్లో రెండు రజతాలు, ఒక కాంస్యం సాధించాడు. అదే ఏడాది జరిగిన జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప యూత్ కేటగిరీలో కాంస్యం నెగ్గి, ఆలిండియా స్థాయిలో తన ప్రస్థానాన్ని ఘనంగా మొదలుపెట్టాడు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిపి 50కి పైగానే పతకాలు అందుకున్న ముకేష్, ఇప్పుడు భారత్ షూటింగ్ ఆశాకిరణంగా మారాడు 00000



# పట్టణ సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

- ముమ్మర పారిశుధ్య చర్యలతో పాటు సురక్షిత మంచినీటిని అందించండి
- మురికి నీటి శుద్ధి ప్లాంట్‌లకు స్థలాల ప్రతిపాదనలు పంపండి
- అన్నా క్యాంటీన్లను పర్యవేక్షించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల సూర్య వాస్తవం:** జిల్లాలోని మున్సిపల్ ప్రాంతాలలో పట్టణ సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అన్న క్యాంటీన్లు, 200 రోజుల ప్రణాళిక, ఎస్టిపి ల్యాండ్, పట్టణ సుందరీకరణ, శానిటేషన్, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లతో సమీక్షించారు. నంద్యాల ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ బేబీ, డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో ముమ్మర పారిశుద్ధ పనులు చేపట్టడంతో పాటు సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలన్నారు. పట్టణ సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో చేపట్టి పూర్తి చేసిన పనులన్నీటిని తాను స్వయంగా పరిశీలిస్తానన్నారు. అలాగే 200 రోజుల ప్రణాళిక లక్ష్యాల నివేదికలను తనకు సమర్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నూతనంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లను తరచూ పర్యవేక్షించాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడంతోపాటు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్లకు నిర్వహణకు సంబంధించి వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు వస్తే సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు. మురికి నీటి శుద్ధి ప్లాంట్‌లకు అవసరమయ్యే స్థలాలకు నంద్యాలలో 3 ఎకరాలు, ఆళ్లగడ్డలో 2.8, ఆత్మకూరులో 3, నందికొట్కూరులో 3.4, డోన్‌లో 7.5 ఎకరాల స్థల సేకరణ కొరకు సంబంధిత ఆర్డీవోలతో కోఆర్డినేట్ చేసుకొని వారం రోజుల్లో సంబంధిత ప్రతిపాదనలు కలెక్టరేట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ఆదేశించారు. 15 వ ఆర్థిక సంఘం నిధుల తో పాటు మున్సిపాలిటీలలో అందుబాటులో ఉన్న నిధులతో పట్టణ సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డోన్ మున్సిపాలిటీలో అమృత్ సరోవర్ కింద ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమయ్యే 20 సెంట్లు స్థలాన్ని కూడా సంబంధిత ఆర్డీవోతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని డోర్ మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో బయోగ్యాస్ కు అవసరమైన 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని నంద్యాల ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటినుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కమిషనర్లను సూచించారు. నంద్యాల పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. అన్ని మున్సిపాలిటీలలోని పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని తలపించేలా గ్రీనరీ ని పెంచడంతోపాటు ఆకర్షణీయమైన రీతిలో రోడ్డులకు ఇరువైపులా రంగులతో దిద్దిన చిత్రాలను వేయడంతోపాటు డివైడర్ల మధ్యలో గ్రీనరీని పెంచాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

# విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి :** నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆలయంలో శ్రీ దుర్గా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గా దేవి అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలి వారు కోరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా దసరా శరన్నవరాత్రి వేడుకల పర్వదినాలలో శ్రీ దుర్గా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావడం ఏంతో భాగ్యంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మాండమైన వెండి తొడుగును అమ్మవారి విగ్రహానికి ఏర్పాటుచేసిన ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలకు ఆ అమ్మవారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు బసవేశ్వర్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, రషీద్ ఎంపిటిసి, షఫీ, అనిల్ రెడ్డి, ప్రసాదు, కటారి బాలుడు, పరమేశ్వర రెడ్డి, ఐలూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో ఇండియా కూటమి విజయం హర్షనీయం

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లి-సూర్య వాస్తవం:** దేశానికి మకుటాయమానమైన జమ్ము కాశ్మీర్ లో ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మకమైన ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోన ఇండియా కూటమి విజయం సాధించడం హర్షనీయమని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. జమ్ము కాశ్మీర్ లో ఇండియా కూటమి విజయం సాధించిన సందర్భంగా మంగళవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. జై కాంగ్రెస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ హర్యానా రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ కి గతానికంటే సీట్లు పెరిగినప్పటికీ అధికారం లోకి రాలేకపోవడం విచారకరం అన్నారు.త్వరలో జరగబోవు మహారాష్ట్ర,జార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ,కాంగ్రెస్ కు అటు దేశ వ్యాప్తంగా,ఇటు రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయి అని తులసి రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు సుబ్రమణ్యం,రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేశు,నాగరాజు, అయిచర్ రమణ, బద్రి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం..సఖి



**కడప-సూర్య వాస్తవం:** ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను(సఖి) విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి. ఒకే చోట అనేక సేవలు కలవు. రిజిస్టర్స్ ను పరిశీలించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం ,మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం ,తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు ,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు , బాల్య వివాహాలు, కిడ్నాప్లు , సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల యాజమాన్యంతో అధిక దిగుబడులు

**- మైదుకూరు ఏడీఏ కృష్ణమూర్తి**



**దువ్వూరు, సూర్య వాస్తవం :** రైతులు పంటలు యాజమాన్య పద్ధతులలో సాగు చేయాలని మైదుకూరు ఏడిఏ కృష్ణమూర్తి, కడప కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త వీరయ్యలు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు మండల పరిధిలోని ముఖ్య గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త వీరయ్య,ఏడిఏ కృష్ణమూర్తి లు మాట్లాడుతూ వరి పంట నాటేటప్పుడు కొనలు తుంచి నాటాలని, అవసరమైన మేరకే రసాయనక ఎరువులు వాడాలని తెలిపారు. వరి పంటలో నూతన రకాలు తెగులు మరియు పురుగుల నివారణ గురించి తెలియజేశారు. రైతులందరూ సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని పొలం పిలుస్తుంది ముఖ్య ఉద్దేశంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శివారెడ్డి, పకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు.

## మైదుకూరు పట్టణం నుండి పందులు తరలించండి

**మైదుకూరు-సూర్య వాస్తవం:** మైదుకూరు పట్టణ ప్రధాన రోడ్ల పైన, వీధులలో ప్రజలను, ప్రయాణికులను ప్రమాదాలకు గురిచేస్తూ భయం కల్పిస్తున్న ఆవులు, కుక్కలు ,పందులు, మానసిక వాదులను పట్టణం నుండి బయటకు తరలించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ మైదుకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిని కోరారు. మైదుకూరు పట్టణ రైతు సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు కానగూడూరు రామ్మోహన్, చెక్ పోస్ట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పై సమస్య పై కమిషనర్ తో చర్చించి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే పట్టణంలో పట్టణ పరిధిలోని గ్రామాలలో వీధిలైట్లు, రోడ్లు తదితర మూలిక వసతులు కూడా మెరుగుపరచాలని కమిషనర్ను కోరారు. ఈ కార్యక్రమంలో రమణతోపాటు రామ్మోహన్, శ్రీనివాసులు, పాములేటి నరసింహ, రామాంజనేయరెడ్డి, ఇస్మాయిల్, రాజన్న, షామీర్ భాష, బి ఎల్ రామ్మూర్తి, పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో ఎ. కె ఖాన్



**కడప-సూర్య వాస్తవం ప్రతినిధి:** రిటైర్డ్ ఐపీఎస్, మాజీ ఆర్టీసి ఛైర్మన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఏకే ఖాన్ రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

## 14 నుండి 21 వరకు పల్లె పండుగ వారోత్సవాలు

**- ఎంపీడీవో రామకృష్ణ**



**దువ్వూరు, సూర్య వాస్తవం:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పల్లె పండుగ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఉపాధి హామీ ఏపిఓ డాక్టర్ వసంత్ కుమార్ లు పేర్కొన్నారు. మంగళవారము స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రులు పవన్ కళ్యాణ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో వసంత కుమార్ లు మాట్లాడుతూ ఆగస్టు నెలలో నిర్వహించిన గ్రామ సభల్లో గుర్తించిన మెటీరియల్ పేమెంట్ పనులకు ముఖ్యంగా గ్రామీణ రోడ్లకు ఈనెల 14వ తేదీ నుండి 21 తేదీ లోపల అన్ని పనులకు భూమి పూజలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించినట్లు వారు తెలిపారు. పల్లె పండుగ వారోత్సవాలలో మండలంలోని వివిధ గ్రామాలలో గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించబడునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ ఇందిర ప్రియాంక, ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ గెజిట్‌ను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేయాలి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** మున్సిపల్ గెజిట్ ను ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయాలని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఈ విషయమై కమిషనర్ మల్లికార్జున కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్‌లో నిర్వాహకులు మున్సిపల్ గెజిట్ ను పాటించడం లేదన్నారు. అక్కడ గెజిట్ ప్రకారం కాకుండా అధిక రేట్లతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు తమ దృష్టికి తీసికొని వచ్చారని వివరించారు. ఇప్పటికైనా మున్సిపల్ గెజిట్ లో పేర్కొన్న రేట్లను ఎగ్జిబిషన్ లో డిస్ ప్లే చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో మున్సిపాలిటీకి బకాయి పడిన ఎగ్జిబిషన్ గుత్తేదారుల నుంచి ఆర్ ఆర్ యాక్టు ప్రకారం వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి తరపున అందుకు సహకరిస్తామని స్పష్టం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు అధిక ధరలకు విక్రయాలు త్వరగా ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బంగారు నగల కోసమే సీఐ తల్లి హత్య..



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** ఒంటరిగా ఉన్న మహిళకు చేదోడు వాదోడు గా ఉంటానని నమ్మించి ఘాతుకానికి వడిగట్టాడు. ఒంటరి మహిళ ధరించిన బంగారు నగల కోసం ఆశపడి ఆమెకున్న అనారోగ్యాన్ని ఎరగా చేసుకొన్నాడు. ఆరోగ్యం కుదుట పరుస్తానని చెప్పి మరో మిత్రుడు తో కలిసి పథకం ప్రకారం తలపై సుత్తితో కొట్టి అంత మొందించాడు. 12 రోజుల తర్వాత అదృశ్యం కేసు మిస్టరీని పోలీసులు చేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో మంగళవారం మదనపల్లె నీరుగట్టుపల్లెకు సమీపంలోని స్మశానంలో కొత్తగా పూడ్చి పెట్టిన మృతదేహం పైనే పాతి పెట్టారు. నిందితుడు వెంకటేష్ చూపిన ప్రాంతంలో నే తహసీల్దార్, పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించి హత్య కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలికిరి మండలం, మేడికుర్తికి చెందిన స్వర్ణకుమారి (62) మదనపల్లి మండలం, సిటిఎం చెందిన ప్యారం శ్రీరాములతో వివాహం అయ్యింది. వీరికి కుమారుడు నాగేంద్ర ఉన్నాడు. 30 ఏళ్ల క్రితం భర్తతో స్వర్ణకుమారి విడి పోయింది. అనంతరం మదనపల్లె దేవళంవీధిలో ఇళ్లు నిర్మించుకుని ఇక్కడే స్థిరపడి కుమారుడు నాగేంద్రతో కలిసి జీవించేది. కుమారుడు పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం ధర్మవరం వన్ టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ తరువాత స్వర్ణకుమారి జగన్ కాలనీలో మరో ఇంటిని నిర్మించి అక్కడ నివాసం ఉంటోంది. అదే ప్రాంతంలో స్వర్ణకుమారి పొరుగు గ్రామం మేడికుర్తి కి చెందిన సురేంద్ర, యల్లమ్మ దంపతులు నివాసముంటున్నారు. వీరికి కుమారుడు వెంకటేష్ ఉన్నాడు. స్వర్ణకుమారి కి వెంకటేష్ చేదోడు వాదోడు గా ఉంటూ అప్పు డప్పుడు పనుల్లో సహాయ పడేవాడు. ఈ క్రమంలో స్వర్ణకుమారి వద్ద ఉన్న నగదు, నగలపై ఆశపడ్డాడు. ఎలాగైనా వాటిని కొట్టేయాలని పథకం పన్నాడు. స్వర్ణకుమారి అప్పు డప్పుడు తనకు ఆరోగ్యం బాగోలేదని వెంకటేష్ తో చెబుతుండేది. దీన్ని ఆసరాగా చేసుకున్న వెంకటేష్ స్థానిక గజ్జలకుంటలో ఉన్న స్నేహితుడు అనిల్ తో కలిసి నగదు, నగలు దోచుకునేందుకు పథకం పన్నాడు. నాటు వైద్యం చేసి మంత్రించేవారు నాకు తెలుసని నమ్మించి అక్కడికి వెళ్తే ఆరోగ్యం నయమౌతుందని స్వర్ణకుమారి ని వెంకటేష్ గతనెల సెప్టెంబర్ 28వ తేదీన తన ద్విచక్ర వాహనంలో నీరుగట్టుపల్లి సాయిరాం వీధిలోని గజ్జల కుంటలోని అనీల్ ఇంటికి వెళ్లాడు. అనిల్ ఇంట్లో మంత్రాలు చదువుతో స్వర్ణకుమారి పూజలో నిమగ్నమైయ్యేలా చేసి సుత్తితో ఆమె తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. ఆమె ఒంటిపై ఉన్న నగలను దోచుకుని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పైనాన్స్ బ్యాంకు లో అదేరోజే తాకట్టు పెట్టి రూ. 4.30 లక్షల సొమ్ము తీసుకున్నారు. అనంతరం ఆమె మృతదేహాన్ని ఓ గోనెసంచిలో వేసి, ఆరోజు రాత్రి నీరుగట్టుపల్లి సమీపంలోని స్మశాన వాటికలో అప్పటికే శవాన్ని పూడ్చి ఉన్న ఓ గుంతను తవ్వి అందులో గోనె సంచితో పాటే మృతదేహాన్ని వేసి మట్టి కప్పెట్టేసి అక్కడి నుంచి పరారయ్యారు. రెండు రోజుల తర్వాత ఆమె ఫోన్ వాడుతూ సినిమా తరహాలో శీన్ క్రియేట్ చేశారు. పోతపోలు వరకు ఆన్ చేసి అక్కడ పడేసి అక్కడి నుంచి నేరుగా తిరుపతికి వెళ్లి రేణిగుంట లో ఫ్లైట్ ద్వారా బెంగళూరుకు చేరుకొన్నారు. బెంగళూరు నుంచి రాజస్థాన్ కు పరారయ్యారు. తల్లి అదృశ్యం కావడంతో కుమారుడు నాగేంద్ర అక్టోబర్ 1 వ తేదీన తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ చంద్రమోహన్, సీఐ కళా వెంకటరమణ అదృశ్యం కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. 12 రోజుల తర్వాత ఎట్టికేలకు నిందితున్ని కర్ణాటక బెంగుళూరు లో అదుపులోకి తీసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారంతో మంగళవారం నీరుగట్టుపల్లి స్మశాన వాటికలో డిఎస్పి కొండయ్య నాయుడు, సీఐ లు కళ వెంకటరమణ, రమేష్, రామచంద్ర, చాంద్ భాషా ల బృందంతో తాహసిల్దార్ ఖాజాబీ ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికి తీసి అక్కడే స్పాట్ పోస్ట్ మార్టం నిర్వహించారు. మృతదేహాన్ని కుమారుడు సీఐ నాగేంద్ర కు అప్పగించారు. కుటుంబ సభ్యులతో కలిసి అదే ప్రాంతంలో తల్లికి అంతిమంగా అంత్యక్రియలు నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. నిందితుల అరెస్టు వివరాలను బుధవారం జిల్లా ఎస్పీ చే వెల్లడించనున్నట్లు తెలిపారు.

## బీజేపీకి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ రాజీనామా



**ఆదోని (సూర్య వాస్తవం):** బిజెపికి, అన్య భాష రాష్ట్ర కన్వీనర్ పదవికి కర్నూలు జిల్లా ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ రాజీనామా చేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడు తూ ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్థ సారథి అనుసరిస్తోన్న ఒంటెత్తు పోకడ నిర్ణయా లు నచ్చక బిజెపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానన్నారు. కొందరు నాయకులు తమ స్వలాభం కోసం పార్టీ ఎదుగుదలను నొక్కి పెడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితులను బిజెపి రాష్ట్ర కమిటీకి విన్నవించినా స్పందించకపోవడంతో రాజీనామా చేస్తున్నానని తెలిపారు. 1983లో ఎన్టి రామారావు నాయకత్వంలో టిడిపి తరపున ఆదోని ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రకాష్ జైన్ గెలుపొందారు. కొంతకాలం కాంగ్రెస్‌లో ఆ తర్వాత ప్రజారాజ్యంలో ఉన్నారు. పదేళ్ల నుంచి బిజెపిలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్నారు.

## నాగదేవత అలంకరణలో అమ్మవారు

**ములకలచెరువు-సూర్య వాస్తవం :** ములకలచెరువు మండల కేంద్రంలో మంగళవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మెవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతో పాటు నాగదేవత అలంకరణ చేపట్టారు. సోంపాలెంలో వెలసిన కోట చౌడేశ్వరి దేవి అమ్మవారికి పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో...

పులివెందుల పట్టణంలో వెలసిన అమ్మవారిశాలలో మంగళవారం అన్నపూర్ణా దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘం, దసరా ఉత్సవ కమిటీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్- వనిత క్లబ్, ఆవోపా సలహా సంఘం, వాసవి ఫంక్షన్ హాల్ కమిటీ, ఆర్యవైశ్య వైకుంఠ సేవా కమిటీ, ఆలయ ప్రధాన అర్చకులు శంకర యోగి నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కార్యదర్శి పట్టాభి రామయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు సగళ మహేంద్ర, ఆవోప అధ్యక్షుడు దినేష్ సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్ మిట్ట కరుణాకర్ మిట్ట శ్రీహరి మేడ హరి, వాసవి పంక్షన్ హాలు కమిటీ కార్యదర్శి కాంబోజి గంగాధర, మిట్ట రామ్మోహన్ రావు, మేడ సాయిబాబా, టీచర్ మేడ హరిచంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం, పెనుజూరు నాగభూషణం, వాసవి క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నాగభూషణం, మేడా రమణయ్య, వాసవి కాలనీ వినోద్ సోము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో అమ్మవారు

**దువ్వూరు-సూర్య వాస్తవం :**

మండల కేంద్రమైన దువ్వూరులో గ్రామంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తి శర్మ, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఆరవేటి సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు దేవతి ఉపేంద్ర, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గజలక్ష్మి అలంకరణ



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజు స్థానిక మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలోనూ, శాస్త్రి నగర్ లోని రుణ విమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలోనూ మంగళవారం అమ్మవార్లకు గజలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ మూలవిరాట్టులకు విశేష పూజలు, హెూమాలు నిర్వహించారు. సాయంత్రం గజలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 14 నుంచి 20 వరకు పంచాయతీ వారోత్సవాలు

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి-సూర్య వాస్తవం**

: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు... అన్నమయ్య జిల్లా నందలి అన్ని గ్రామపంచాయతీలలో అక్టోబర్ 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు వివరించారు. మంగళవారం విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లు, ఉపాధి హామీ సమన్వయ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అక్టోబర్ 14 నుంచి 20 వరకు చేపట్టే పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 23న జిల్లాలో నిర్వహించిన గ్రామసభల ద్వారా రూ 71 కోట్ల విలువైన పనులకు తీర్మానాలు చేయడం జరిగిందని... ఇందులో ఇప్పటికే రూ 65 కోట్ల విలువైన పనులకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులకు వివరించారు. సాంకేతిక సమస్యతో కొన్ని పనులు ఆన్లైన్లో నమోదు కాలేదని, దానిని పరిష్కరించి వాటికి కూడా వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని వివరించారు. చేపడుతున్న పనులకు సంబంధించి ఎలాంటి ఇసుక మరియు సిమెంట్ కొరత లేదన్నారు. జిల్లాలో అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజలు, శంకుస్థాపనల ద్వారా పనులు ప్రారంభించేందుకు రూట్ మ్యాప్ సిద్ధంగా ఉంచుకున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతి లోగా ఆయా పనులన్నీ పూర్తి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, సచివాలయ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి సంతాన లక్ష్మీ




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):**

మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో గత ఆరు రోజుల నుండి నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలలోభాగంగా ఆరవ రోజు మంగళవారం చెన్నకేశవస్వామి ఆలయంలో మహాలక్ష్మి దేవికి సంతాన లక్ష్మీ దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలునిర్వహించారు. మధ్యాహ్నం ఉభయదారు లకు, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. సాయంత్రం సంతాన లక్ష్మీ అలంకరణ నిర్వహించగా, భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

.............

## నూతన ఆర్డీవోను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు



పత్తికొండ (సూర్య వాస్తవం): పత్తికొండ నూతన ఆర్డీవో గా భరత్ నాయక్ సాధారణ బదిలీల్లో భాగంగా మంగళవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఉద్యోగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గాది లింగప్ప, వీఆర్వో సాగర్ రెడ్డి, సర్వేయర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి అమ్మవారికి అలంకరణ



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం 6వ రోజు స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న అలంకారాలలో వారాహి దేవి అలంకారం, తోటోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి పూజలు హెూమాలు నిర్వహించారు. సాయంత్రం వారాహి దేవి అలంకరణ నిర్వహించగా, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నాగిరెడ్డికి నివాళులర్పించిన మన్నే గౌతమ్ కుమార్‌రెడ్డి



**డోన్-సూర్య వాస్తవం:**

మంగళవారం రోజు తెల్లవారుజామున డోన్ పట్టణంలో కొండపేటకు చెందిన ఎర్రగుంట్ల నాగిరెడ్డి అనారోగ్యంతో మృతి చెంద టంతో విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి వారి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిడిపి జిల్లా టీ ఎన్ టీయుసి అధ్యక్షులు అజీజ్, సుధాకర్ రెడ్డి, కబీర్ దాస్, ఐటిడిపి పార్థు నివాళులు అర్పించారు.

## బీసీల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ప్రణాళిక



**డోన్-సూర్య వాస్తవం:**

బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పేదరికంలో ఉన్న బీసీల అభ్యున్నతి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికల తయారీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రాధాన్యత ఇస్తున్నాడని తెలిపారు. ఇప్పటికే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారని స్వయం ఉపాధి మొదలుకొని బీసీలను తోడ్పాటు ఇవ్వాలని ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం కార్యచరణకు మెరుగులు దిద్దుతున్నాడు సోషల్ డెవలప్మెంట్ సంవత్సరం మూడు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించే వెసులుబాటు కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జనాభాలో 50 సైతానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని రంగాలలో ముందుకు దూసుకు వెళ్లేందుకు సహకరించిన ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. ఎన్ బి సి ఎఫ్ డి సి కింద 65% రుణం ఇస్తే, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10% లబ్ధిదారుడు వాటాతో యూనిట

## కర్నూల్ డీఐజీని కలిసిన మన్నె సుబ్బారెడ్డి



**డోన్-సూర్య వాస్తవం:**

కర్నూలు లో డిఐజి ఆఫీసు నందు కోన ప్రవీణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## 'ప్రతి గ్రామ సమస్యను పరిష్కరిస్తాం'



ప్యాపిలి-సూర్య వాస్తవం:

ప్యాపిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి మండల ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, రామకృష్ణాపురం గ్రావ ౦మునకు వాగు బ్రిడ్జి పనులు మధ్యలో నిలిచినందున గ్రామంలో నుంచి బస్టాండ్ కి వెళ్ళు దారిలో బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వాగు రావడంతో ప్రజలు రాకపోకలు నిలిచిపోతున్నాయని , అలాగే తాత్కాలికంగా వేసిన మరో దారి వాగు రావడంతో పూర్తిగా కొట్టుకపోవడం జరిగినందుకు వాటిని పరిష్కరించాలని మరియు గ్రామంలోని కొన్ని చోట్ల సీసీ రోడ్డు వెయ్యనందున వర్షం వచ్చినప్పుడు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని మా గ్రామానికి వేంటనే సిసి రోడ్స్ వేయించాలని ఎమ్మెల్యే అర్జీ రూపంలోగ్రామ ప్రజల తరఫున అలెబాద్ మధు శేఖర్, వడ్డే మాధవరాజు కోరడం జరిగినది..

## మద్దిలేటిస్వామిని దర్శించుకున్న మన్నే సుబ్బారెడ్డి



డోన్-సూర్య వాస్తవం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నియమితులైన తరువాత మొదటి సారిగా బేతంచేర్ల మండలంలోని "మద్దిలే టి స్వామి దేవస్థానం" నందు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంబంధిత అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నారాయణమూర్తి



**కుప్పం-సూర్య వాస్తవం:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్.ఎ.సి)గా వి. నారాయణ మూర్తి నియమితులైయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల సహకారంతో కళాశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణమూర్తిని కుప్పం డిగ్రీ కళాశాల ఆధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

ఐరాల-సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ కాణిపాక వినాయక స్వామి దేవస్థానము నుండి దసరా శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవారికి వరసిద్ధి వినాయక స్వామివారి తరుపున పట్టు వస్త్రాలను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈవో పట్టెం గురుప్రసాద్ మంగళవారం మధ్యాహ్నం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఈవో రామారావుకల్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ (సి.పి) రాజశేఖర్ బాబు, డి.సి రత్నరాజు, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఏపీఎం రవిని కలసిన కీరమంద టిడిపి నాయకులు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** బంగారుపాలెం మండలం కీరమంద గ్రామానికి చెందిన రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ మెంబర్, మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో, బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య ఏపిఎం రవిని మంగళవారం కలసి శాలువాలు కప్పి మర్యాదపూర్వకంగా బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య కార్యాలయం నందు కలవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ గ్రామంలోని మహిళా డ్వాక్రా సంఘాలకు అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చి, పేద కుటుంబాలు లేకుండా ప్రతి ఒక్క సంఘ మహిళను ఆదుకోవాలని ఏపీఎం రవిని కోరారు. ఈ విషయంపై ఏపిఎం రవి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులను డ్వాక్రా సంఘాలకు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్క డ్వాక్రా మహిళ సంఘ పొదుపులను ప్రతి ఒక్క నెల చెల్లించుకుంటూ, తాము తీసుకున్న డబ్బులను సకాలంలో చెల్లిస్తే, మరింత అభివృద్ధికి తోడ్పాటు తీసుకుంటామని ఏపిఎం రవి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాసులు, గోపాల్,బాలయ్య,హరికృష్ణ రెడ్డి,తన అనుచర గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గుంతకల్లు ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాల తనిఖీ



**అనంతపురం బ్యూరో(సూర్య వాస్తవం):** గుంతకల్లు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ఈ పంట నమోదు ప్రక్రియను నాణ్యతగా చేపట్టేలా మానిటర్ చేయాలన్నారు. ఫ్రీ హోల్డ్ అయిన భూముల పునః పరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయా కార్యాలయాల ద్వారా ప్రజలకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆయా కార్యాలయాల్లో రికార్డులను చక్కగా మెయింటైన్ చేయాలన్నారు. అన్ని కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉద్యోగులు అందరూ నిర్ణీత సమయంలో కార్యాలయానికి హాజరు కావాలన్నారు. భూమి సమస్యలు మరియు రెవెన్యూ సేవల మీద ప్రత్యేక దృష్టి ఉంచి వాటిని నిర్ణయించిన సమయంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రమాదేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్



**ఐరాల-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ కాణిపాక వినాయక స్వామి దేవస్థానము నుండి దసరా శరన్నవ రాత్రులు సందర్భంగా అమ్మవారికి వరసిద్ధి వినాయక స్వామివారి తరుపున పట్టు వస్త్రాలను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈవో పట్టెం గురు ప్రసాద్ మంగళవారం మధ్యాహ్నం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఈవో రామారావుకల్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ (సి.పి) రాజశేఖర్ బాబు, డి.సి రత్నరాజు, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## జాతీయ భద్రతకు బలమైన శక్తి..
# భారత వైమానిక దళం

### - భారత వైమానిక దళం సేవలను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



**చిత్తూరు-సూర్య వాస్తవం :** భారత భౌగోళిక వ్యూహాత్మక ప్రకృతి దృశ్యంలో జాతీయ భద్రతకు సంబంధించి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బలీయమైన శక్తిగా ఎదిగిందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గౌరవ ప్రదమైన వైమానిక దళాల్లో ఒకటిగా రూపాంతరం చెందిందని ఆయన తెలియజేశారు. భారత వైమానిక దళం 92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఇండియన్ ఎయిర్ ఫోర్స్ భారతదేశానికి అందిస్తున్న అసాధారణమైన భద్రతా సేవలను ఓ ప్రకటనలో కొనియాడారు. భారత వైమానిక దళం 92 సంవత్సరాల ప్రయాణం.., దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే పరాక్రమం, ఆవిష్కరణ , తిరుగులేని నిబద్ధతకు నిదర్శనమన్నారు. 1932అక్టోబర్ 8న పురుడు పోసుకున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) జాతీయ భద్రతకు సంబంధించి, బలీయమైన స్తంభంగా నిలుస్తుందని తెలిపారు. ఈ రోజు కేవలం క్యాలెండర్‌లోని తేదీ మాత్రమే కాదనీ, ఇది శౌర్యం, త్యాగం మన ఆకాశం, దేశ సార్వభౌమాధికారం కోసం తమ జీవితాలను అంకితం చేసిన లెక్కలేనన్ని వైమానిక యోధుల అచంచలమైన నిబద్ధతకు తార్కాణం అన్నారు. ఐఏఎఫ్ అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు సహాయక దళంగా స్థాపించబడిందని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ, రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఐఏఎఫ్ దాని వృత్తిపరమైన సామర్థ్యం, కార్యాచరణ విజయానికి అంతర్జాతీయ గుర్తింపు పొందిందని తెలిపారు. 1945లో, దాని సహకారానికి గుర్తింపుగా, ఐఏఎఫ్ "రాయల్" అనే ఉపసర్గతో గుర్తింపు పొందిందని చెప్పారు. ఇది రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) గా మారిందన్నారు. ఈ శీర్షిక దాని సిబ్బంది ధైర్యసాహసాలకు, . నైపుణ్యానికి నిలువుటద్దమన్నారు.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం, 1950లో గణతంత్ర స్థాపన తర్వాత, ఉపసర్గ తొలగించబడిందనీ.., ఆ దళం తిరిగి భారత వైమానిక దళంగా పిలువబడిందని గుర్తు చేశారాయన. ఈ పరివర్తన ఐ ఏ ఎఫ్ కోసం స్వీయ - విశ్వాసం, జాతీయ గుర్తింపు, కొత్త యుగాన్ని గుర్తించిందని ఆయన తెలియజేశారు. సంస్థ దాని సామర్థ్యాలు, వ్యూహాత్మక ప్రాముఖ్యత రెండింటిలోనూ గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. మొత్తం 689,000 మంది సిబ్బందితో, ఐఏఎఫ్ వైమానిక ఆధిపత్యం, ప్రపంచ సమ్మె, వేగవంతమైన గ్లోబల్ మొబిలిటీ, ఇంటెలిజెన్స్, నిఘా, కమాండ్ అండ్ కంట్రోల్‌తో సహా వైమానిక శక్తికి సంబంధించిన అన్ని అంశాలకు మద్దతుగా నిలిచేలా రూపొందించినట్లు పేర్కొన్నారు.

వరదలు, భూకంపాలు, తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయాన్ని అందించడం, విపత్తు సహాయక చర్యలలో ఈ దళం చురుకుగా పాల్గొంటోందన్నారు. విమానాలను, సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు త్వరగా మోహరించే ఐఏఎఫ్ సామర్థ్యం లెక్కలేనన్ని మంది ప్రాణాలను కాపాడిందనీ, అవసరమైన సమయాల్లో దేశానికి సేవ చేయడంలో దాని నిబద్ధతను ప్రదర్శించిందని చెప్పారు. ఈ మానవతా మిషన్లు దేశ నిర్మాణంలో ఐ ఏ ఎఫ్ విస్తృత పాత్రను ప్రజల సంక్షేమం కోసం దాని అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. ఐఏఎఫ్ తన ర్యాంకుల్లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో కూడా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. మహిళలను పోరాట పాత్రల్లోకి ప్రవేశపెట్టడం అనేది మారుతున్న సామాజిక నిబంధనలను కలుపుకుపోవడానికి ఐఏఎఫ్ నిబద్ధతను ప్రతిబింబించే ఒక సంచలనాత్మక పరిణామమన్నారు. అవనీ చతుర్వేది, భావనా ??కాంత్ , మోహనా సింగ్ వంటి అగ్రగామి మహిళా పైలట్‌లు అద్దాల పైకప్పులను పగలగొట్టారని ప్రసాదరావు గుర్తు చేశారు. భవిష్యత్ తరాల మహిళలను విమానయాన రక్షణలో వృత్తిని కొనసాగించడానికి ఇవి ప్రేరణగా నిలుస్తాయన్నారు. వారి సహకారం ఐఏఎఫ్ సామర్థ్యాలను పెంచడమే కాకుండా సాంప్రదాయకంగా పురుష - ఆధిపత్య రంగాలలో మహిళల బలం, స్థితిస్థాపకతకు నిదర్శనంగా కూడా ఉపయోగపడుతుందన్నారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తన సామర్థ్యాలను ఆధునీకరించడం, విస్తరించడం కొనసాగిస్తున్నందున, దాని స్వయం - విశ్వాసంపై

## 14 నుండి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు



**చిత్తూరు-సూర్యవాస్తవం:** రాష్ట్రంలో 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమం లో భాగంగా శంఖు స్థాపనకు గ్రామ పంచాయతీల వారీగా, ఎం ఎల్ ఏ ల వారీగా రోజు మ్యాప్ లను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్ ఎస్ఈ శంకర్ నారాయణ,డ్వామా పిడి రవి కుమార్, డిపిఓ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా పెద్ద ఎత్తున భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమ వివరాలను శాసన సభ్యులకు ముందుగానే తెలియజేసి, రోజు వారీ కార్యక్రమాల రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల గోడల పై, కాంపౌండ్ వాల్ ల పై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలను తెలిపేలా సిటిజన్ నాలెడ్జ్ బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గ్రామీణ రోడ్లు, పశు సంపద అభివృద్ధి లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో 1,356 సిసి, 14 బిటి రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు ఇత్తర్వులు ఇవ్వడం జరిగిందని, సాంకేతిక ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు జియో ట్యాగింగ్ కూడా చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. దీనితో పాటు జిల్లాలో పశు సంపద అధికంగా ఉన్నందున అధికంగా పశువుల షెడ్ లు మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని, గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ భవనాల సంఖ్య పెంచవలసి ఉందని కలెక్టర్ వివరించారు.

## నెలవారి లక్ష్యాలను అధిగమించాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** నెలవారి లక్ష్యాలను విద్యుత్ సిబ్బంది అధిగమించాలని ఉమ్మడి వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ తెలిపారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు విద్యుత్ డివిజన్ పరిదిలోని ప్రొద్దుటూరు, రాజుపాలెం, జమ్మలమడుగు, మైలవరం, ముద్దనూరు, పెద్దముడియం, కొండాపురం, ఎర్రగుంట్ల, వీరపునాయన పల్లి, కమలాపురం మండలాల క్షేత్రస్థాయి అధికారులతో ప్రొద్దుటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గృహ విద్యుత్ బిల్లులు తగ్గించుటకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహములకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకొనుటకు ఒక కిలో వాట్ సామర్థ్యంకు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్స్ సామర్థ్యం కు 60 వేల రూపాయలు మూడు కిలో వాట్స్ సామర్థ్యం కు 78 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తుందని అంతేకాక రాయితీ పోను మిగిలిన మొత్తం కు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు ఇస్తుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా విద్యుత్ వినియోగదారులను చైతన్య పరచాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులకు కేటాయించిన ప్రాంతాలలో నివాసం ఉంటే ఆశించిన మేర ఫలితాలు వస్తాయన్, అధికారులు మరియు సిబ్బంది సంబంధిత ప్రాంతాలలో విధిగా అందుబాటులో ఉండాలని, ఆకస్మిక తనిఖీలు చేస్తానని, కేటాయించిన ప్రాంతాలలో నివాసం లేని వారి పై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ బకాయిలు అధిక మొత్తంలో పెండింగ్ లో ఉన్నాయని, సంస్థ నెలరోజుల ముందు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు సరఫరా చేసి మరొక నెల రోజులు గడువిచ్చి బిల్లు కట్ట మంటుంది అంటే మొత్తము రెండు నెలల గడువు వినియోగదారానికి ఇస్తుంది, విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీ వద్దు దయ చూపించే స్థితిలో లేము, విద్యుత్ బకాయిలు వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షలను తొలగించాలని ఆదేశించారు. మొండి బకాయిలు ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీచేసి నిబంధన ప్రకారము వారి మీటరు శాశ్వతంగా తొలగించి కోర్టులో దావా వేసి చట్టరీత్యా చర్యలు తీసుకుని విద్యుత్తు బకాయలు వసూలు చేయాలని సూచించారు. నెలవారి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. లోవోల్టేజి సమస్యలు రాకుండా తగినన్ని కొత్త ట్రాన్స్ఫార్మర్ట్ చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. సమావేశంలో ప్రొద్దుటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈ లు, జేఈ లు అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )